Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 54

గురువారం
ఆగస్టు,3,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## మన విద్యావిధానం భేష్..!

ఢిల్లీ: భారత్ ఆవిష్కరణలకు ప్రయోగశాలగా మారిందని ప్రపంచ దేశాలు గుర్తించాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన "అఖిల భారతీయ శిక్షా సమాగం" కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత ప్రతిభను కాకుండా వారి భాషను బట్టి అంచనా వేయడం సరికాదని అన్నారు. భారత్‌లో తమ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. తమ దేశాల్లో కూడా ఐఐటీ క్యాంపస్‌లను ప్రారంభించమని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఐఐటీ క్యాంపస్‌లను అబుదాబి, టాంజానియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణలకు హబ్‌గా మార్చడమే జాతీయ విద్యావిధాన లక్ష్యమని తెలిపారు.



## ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం తథ్యం..

### మంత్రి కేటీఆర్

ఎల్బీనగర్, : అభివృద్ధి, సంక్షేమం, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరనేది తన విశ్వాసమని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించి దక్షిణ భారతదేశంలో చరిత్ర సృష్టిస్తారని ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 118 జీవో కింద గృహ నిర్మాణదారులకు కన్వేయన్స్ డిడ్ పంపిణీ కార్యక్రమం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వనస్థలిపురం డివిజన్ జీఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ? మన నగరం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఎల్బీనగర్ లోని సుమారు 18వేల కుటుంబాలకు ప్రత్యేక జీవో ద్వారా న్యాయం చేసామన్నారు. 58, 59 జీవో తో 11 వేలకు పైగా పట్టాలు అందించామన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో నిరుపేదలకు ఒక లక్ష రెండు పడక గదులు నిర్మించామ ని, ఆగస్టు15 నుండి అక్టోబర్ చివరి వరకు నియోజకవర్గానికి 4000 చొప్పున లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. సొంత స్థలాల్లోనే ఇల్లు కట్టుకునే వారికి గృహలక్ష్మి పథకం ద్వారా రూ. 3లక్షలు అందిస్తామన్నారు.




## నేటినుంచే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**ఆర్టీ ఉద్యోగుల బిల్లులను ఆమోదించే ఛాన్స్**
**చివరి సమావేశాలు కావడంతో పలు కీలక బిల్లులకు అవకాశం**
**రాజకీయ ఎజెండాతో నడుచుకునేలా బిఆర్ఎస్ ప్లాన్**

హైదరాబాద్, : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నా యి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇవే చివరికి సమావేశాలు అయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కీలక బిల్లులను ఆమోదించబోతోంది. ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉ ద్యోగులగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోను న్నారు. దీనికి సంబంధించిన బిల్లును ఈ సమావేశాల్లోనే ఆమోదించనున్నారు. అలాగే వరద సాయం, కేంద్రం తీరు, సహాయక నిరాకరణ తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే కేబినేట్ తీసుకున్న అనేక నిర్ణయాలను చర్చించే అవకాశం ఉంది. బహుశా ఈ ఎన్నికలను బిఆర్ఎస్ తన రాజకీయ ఎజెండాగా మార్చుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బిఆర్ఎస్ ఈ తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు విపక్షాలను అవసరమైన సందర్భంలో ఏకి పారేసే అవకాశం ఉంది.

### రాష్ట్రాల అధికారాలను కాలరాయడానికి

## కేంద్రం చేస్తున్న కుట్రను అడ్డుకొంటాం

### అధికారులతో ప్రభుత్వాలపై ఆధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద ఆగస్ట్ 02 (ప్రజామంటలు బ్యూరో) : ఢిల్లీ ప్రభుత్వంపై కేంద్రం పార్లమెంటులో ఆర్డినెన్సు ను తీసుకుని వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రాల అధికారాలను కాలయారాయడానికి కేంద్రం చేస్తున్న కుట్రను అడ్డుకొంటాంమనీ, అధికారులతో ప్రభుత్వాలపై ఆధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం చర్య అని ఆయన విమర్శించారు.

ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ ప్రభుత్వం (సవరణ) బిల్లు - 2023 గురించి తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. దేశ పౌరుడిగా, మన రాజ్యాంగ విలువలను, సమాఖ్య నిర్మాణాన్ని కాపాడుకోవడం చాలా కీలకమని, అది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని నేను నమ్ముతున్నాను అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ఢిల్లీలోని నేషనల్ క్యాపిటల్ టెరిటరీ లో ఎన్నికైన ప్రభుత్వ అధికారాన్ని బలహీనపరుస్తూ, నగర ప్రభుత్వంలో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై లెఫ్టినెంట్ గవర్నర్ కు సంపూర్ణ నియంత్రణను మంజూరు చేయడానికి ప్రయత్నిస్తుంది. ఈ చర్య ఆమోదించడానికి అనుమతించినట్లయితే, ఎన్నికైన ప్రతినిధులకు ఇవ్వబడిన ప్రజాస్వామ్య ఆదేశాన్ని బలహీనపరుస్తుంది. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సూత్రాలకు ప్రత్యక్ష విరుద్ధం అని వినోద్ కుమార్ వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 భారత దేశం రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుందని స్పష్టంగా పేర్కొందని, ఈ ప్రకటన వివిధ రాష్ట్రాలు, భూభాగాలతో కూడిన మన దేశం ఐక్యతను సూచిస్తుందని, యూనియన్ , రాష్ట్రాల మధ్య అధికారం పంపిణీ చేయబడిన నిర్మాణం, సమర్థవంతమైన పాలనను నిర్ధారించడానికి రాష్ట్రాలలో ఎన్నుకోబడిన ప్రభుత్వాలకు కొన్ని హక్కులు, బాధ్యతలు మంజూరు చేయబడతాయని, ఆర్టికల్ ద్వారా గుర్తించబడినట్లుగా రాష్ట్రానికి సమానమైన లక్షణాలతో NCTD ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది అని వినోద్ కుమార్ తెలిపారు.

## కోట్లాది నిధులతో ధర్మపురి క్షేత్రాభివృద్ధి

### రాష్ట్రంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి -సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్



(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి ఆగస్ట్ 02 (ప్రజామంటలు బ్యూరో): ప్రాచీన పుణ్య క్షేత్రం ధర్మపురి కోట్లాది నిధులతో ఊహించని అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ధర్మపురి క్షేత్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... సీఎం కేసిఆర్ 2003లో ప్రత్యేక రాష్ట్ర సాధన సాఫల్యం కోసం ఈ క్షేత్రంలో యాగ నిర్వహణకు పూనుకున్నారని, రాష్ట్ర ఏర్పాటు జరిగాక క్షేత్రంపై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది నిధులు మంజూరు చేశారన్నారు. కావాల్సిన జనాభా లేకున్నా, తన అభ్యర్థన మేరకు మున్సిపాలిటీ గా చేశారన్నారు. ఏడున్నర కోట్లతో గోదావరి కలుషితం కాకుండా మెగా డ్రైనేజీ పనులు పూర్తి చేసామని, త్రాగు నీటి సమస్య తీర్చేందుకు 2కోట్లతో సిపిడబ్ల్యు స్కీమ్ పూర్తి చేశామన్నారు. 50పడకల ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రి, ఐసీ, డయాలిసిస్ సౌకర్యం, 800విద్యార్థుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, అంతర్గత రోడ్లు డ్రైనజీలు, ఒక్కటేమిటి ఎన్నో చేశామన్నారు. ప్రజలు ఇంకా సహకరించాలని, ఎంతో అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. చింతామణి చెరువు అభివృద్ధి గురించి విపులంగా వివరించారు.వరద గట్టు నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. పశు వైద్యశాల, బస్తీ దవాఖానలలు, సమీకృత మార్కెట్ ను ప్రారంభించారు. పోచమ్మ గుడికి, స్వీయ ఖర్చుతో పివి నరసింహా రావు, జగ్జీవన్ రామ్, కె వి కేశవులు మాణిక్య శాస్త్రి, విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా, ఎస్పీ భాస్కర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మార్కెట్ చైర్మన్ రాజేష్ కుమార్, రైతు కమిటీ చైర్మన్ భీమయ్య, కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు వేదికాసీనులు కాగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూరగాయల, చిరు వ్యాపారులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీపీపై వీగిపోయిన అవిశ్వాసం

మహాదేవపూర్ ఆగస్ట్ 02 (ప్రజా మంటలు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ బన్సోడ రాణి భాయ్ పై బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు గత నెల 7వ తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టి భూపాలపల్లి ఆర్డీవోకు నోటి ఇవ్వడం తో వీరి అవిశ్వాస నోటీసును పరిశీలించి ఆగస్టు రెండో తేదీన అవిశ్వాసం పై బల నిరూపణకు అవకాశం ఇవ్వడంతో కాంగ్రెస్ బి ఆర్ఎస్ ఇరు పార్టీల ఎంపీటీసీలు క్యాంపు రాజకీయాలు మొదలుపెట్టారు బుధవారం ఆగస్టు 2వ తేది .11 గంటల వరకు ఆర్డీవో వారి బలనిరూపణ కోసం వేచి చూడగా ఇరు పార్టీలకు చెందిన ఎంపీటీసీలు ఎవ్వరు రాకపోవడంతో కోరం లేక అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీవో తెలిపారు అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికార పార్టీలో

ఉన్నప్పటికీ ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని తన ఆవేదన వ్యక్తం చేసింది అవిశ్వాసం విషయంలో తనకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిన నేపథ్యంలో గులాబీ జెండాకు సలాం కొట్టి కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు అవిశ్వాసం విరిగిపోయిన కొద్దిసేపట్లోనే మహాదేవపూర్ లోని మాజీ స్పీకర్ శ్రీ పాదరావు



విగ్రహానికి నివాళులర్పించడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారని స్పష్టమైంది

## అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులా...? లేకపోతే జర్నలిస్టు కాదా..?

**- అవగాహన లేని అధికారులతో అయోమయం**
**- అక్రిడేషన్ లేని వారు కూడా విలేకరులే**
**- సంస్థ ఇచ్చే ఐడి కార్డుకే విలువ ఎక్కువ**



ఎల్కతుర్తి/హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు): జర్నలిస్ట్ లు అంటే ప్రభుత్వ గుర్తింపు ఉండాల్సిన అవసరంలేదనే విషయం తెలియని కొంతమంది అధికారురు, తమ గొప్పను చాటుకోవడానికి గ్రామీణ విలేఖరులతో చెలగాటం ఆడుతున్నారు. సామాజిక మీడియా రాజ్యామేలుతున్న కాలంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ లు ఉన్నవారే విలేఖరులనే రీతిలో కొంతమంది అధికారులు వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అక్రిడేషన్ ఉన్నా లేకున్నా, సమాజహితం కొరకు, సామాజిక బాధ్యతతో వ్యవహరించే ప్రతి వ్యక్తి విలేఖరే. నేటి సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలుపుతూ, అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రతి క్షణం ప్రజాసేవలో నిమాగ్నమయ్యేలా, ప్రజా సమస్య లను తీరకజేబీఆ, స్ఫూర్తిని అందిస్తున్న విలేఖరులకు ప్రభుత్వ అక్రిడేషన్లు అవసరమా? అలా అయితే ప్రభుత్వం ఎందుకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అక్రిడేషన్లు ఇవ్వడం లేదు? ఏవో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్ప అక్రిడేషన్ కార్డు అన్నది అంతా ప్రధానం కాదు. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి విలేఖరీ తన పత్రికలో రాసే వార్తల నాణ్యతా, నిజాని జాలతోనే గుర్తింపు పొందుతాడు. అంటే తప్ప అక్రిడేషన్ లతో ప్రజలు గుబీరటించారు.

కొన్ని పెద్దపత్రికలకు, టీవి చనల్లకు మాత్రమే అక్రిడేషన్లు ఇస్తూ, వందలాది చిన్నపత్రికలకు, యూట్యూబ్ చాన్నాళ్లకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదు. మామూలుగా ఇచ్చే గుర్తింపు అయిన అక్రిడేషన్లను కూడా ఇవ్వడం లేదు. దీని కొరకు సంవత్సరాలుగా జర్నలిస్ట్ సంఘాలు పోరాడుతున్నాయి.

అయినా విషయం తెల్సి, కొంతమంది అధికారులు తమకు అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని, అలా రాయుని వారాంతా విలేఖరులు కాదన్నట్లుగా వ్యవహరించడం వారి వివేకానికే వదిలేయాలి.

**అక్రిడేషన్ లేని వారు విలేఖరులు కారా ?**
**ఏది కొలమానం?**

అక్రిడేషన్ లేని వారు కూడా విలేకరులే ... అక్రిడేషన్ లేకపోతే విలేకరి కానప్పుడు, ఆయా అత్రికలను గుర్తిస్తూ, ఆర్ఏన్ఐ (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా) ఇచ్చే సర్టిఫికెట్ కి విలువ లేదా? ఆయా పత్రికలు నిర్వహించే వారు సంపాదకులు కారా? కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అర్ఏన్ఐ కే విలువ ఎక్కువ. అక్రిడేషన్ కేవలం ప్రభుత్వము నుండి రాయితీలు పొందే, బస్సులలో ప్రయాణించడానికి మాత్రమే ఉపయోగ పడుతుంది. ఎడిటర్ ఇచ్చే ఐడి కార్డుకు విలువ ఎక్కువ.

ఈరోజు అక్రిడేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని కొంతమంది దళారులు పక్కదోవ పట్టిస్తున్నారు. అక్రిడేషన్ లేకపోతే విలేకరులు కాదని ఎక్కడైనా రూల్ రాసిపెట్టి ఉందా? ఆలోచించండి. వాస్తవానికి పేపర్ కు కానీ, ఛానల్ కు కానీ అక్రిడేషన్ లు అనేవి అందరికీ ఇవ్వరు. మరి అక్రిడేషన్ లేని వారందరూ రిపోర్టర్లు కారా...? పనిచేసే సంస్థ గుర్తింపు కార్డు లెటర్ ఇవ్వనిదే అక్రిడేషన్స్ ఎలా వస్తాయి. రిపోర్టర్ కి సంస్థ గుర్తింపు కార్డు ఉండగా నకిలీ అని ఎలా పిలుస్తారు? నకిలీ అంటే సంస్థలో పనిచేయకుండా సంస్థ పేరు చెప్పుకొని తిరిగే వాళ్లను నకిలీ జర్నలిస్టులు అంటారు. అక్రిడేషన్ కన్నా క్షేత్ర స్థాయిలో ఆయా వ్యక్తులు చేస్తున్న పనే వారిని విలేకఖారా కాడా అని ప్రజలే నిర్ణయిస్తారు.

విలేఖరుల పేర దందాలు చేసే వారిని నిర్వదించలేని వారే, నిజాయితిగాపనిచేసే వారిని, నిజాలను నిర్భయంగా వెల్లడించే విలేఖరులను అక్కదక్కాయడా బెదిరించడం సర్వసాధారణం. అయినా విలేఖరి ప్రభుత్వ సహాయానికో, అధికారుల మెప్పుకోరకో కాకుండా, నిరంతరం ప్రజా సంక్షేమం కోరకే పనిచేస్తారని గుర్తించాలి. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు- విలేఖరులకు మధ్య సయోధ్య ఉంటేనే జప్రజాలకు న్యాయం జరుగుతుంది.

## ప్రజానాడి



# 'తల్లిపాలు అమృతం' - సూపర్ వైజర్ హేమలత



కోరుట్ల ఆగస్టు 02 (ప్రజామంటలు)

అమృతంతో సమానమైన తల్లిపాలను పిల్లలకు పుట్టిన అరగంటలోపే అందించాలని కోరుట్ల అంగన్ వాడి సూపర్ వైజర్ కాసుల హేమలత అన్నారు. బుధవారం పట్టణంలోని మాదాపూర్ కాలనీలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం తల్లిపాల వారోత్సవాలు ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపే అమృతం లాంటి ముర్రిపాలు అందిస్తే పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లిపాలు పిల్లలకు దేవుడు ఇచ్చిన వరం, మొదటి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు బాస అనసూర్య, చింత అరుణ, సిహెచ్ పుష్పలత, ఏ. లక్ష్మి, ఆయమ్మ సునీత, గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ లో ఆర్.ఎం.పి, పి.ఎం.పి. భవన నిర్మాణానికి శంకుస్థాపన



బీర్పూర్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

బీర్పూర్ మండల కేంద్రంలో సిడిపి నిధులు 5 లక్షలతో ఆర్.ఎం.పి, పి.ఎం.పి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం బీర్పూర్ మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 4 లక్షల 23 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, కేడీసీసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామ్ చందర్ రావు, సర్పంచ్ శిల్ప రమేష్, మండల పార్టీ అధ్యక్షులు నారాపాక రమేష్, సర్పంచుల ఫోరం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ముగిసిన వాహనాల వేలం



జగిత్యాల ఆగస్టు 02 (ప్రజామంటలు)

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడి, తీసుకుపోని వాహనాలను ఈరోజు స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో డిఎస్పి వెంకటస్వామి ఆధ్వర్యంలో, యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో మొత్తం 70 వాహనాలను 9 స్లాట్స్ గా విభజించి వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వేలంపాట ద్వారా 7,40,000 (ఏడు లక్షల నలభై వేలు) రూపాయలు రావడం జరిగింది. ఈ యొక్క వేలం నిర్వహణ ద్వారా వచ్చిన రూపాయలు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ఎస్ ఐలు కృష్ణ, వినోద్ రెడ్డి, కొనుగోలుదారులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు.

## వంజరిపల్లె గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



జగిత్యాల రూరల్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

జగిత్యాల రూరల్ మండలం వంజరిపల్లి గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గ్రామంలో 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి,గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి,1 లక్ష తో బోర్ ఏర్పాటుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ దివాకర. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ సేకుట రజిత గంగారాం, ఉప సర్పంచ్ ప్రణవి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, మాజీ ఎంపీటీసీ కుడుకల లక్ష్మన్, సర్పంచుల ఫోరం చెరుకు జాన్, నాయకులు నరేష్, మల్లారెడ్డి, తిరుపతి, రాజన్న, తిరుపతి, ప్రకాష్, ధనేశ్వర రావు, రాజు, గంగారెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎంపిఓ రవిబాబు, ఏఈ రాజమల్లయ్య, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల్లో మద్యం అమ్మకాలు?

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, మహిళలు
- హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం సాక్షిగా
- ప్రతిరోజూ నరకమేనని కాలనీవాసుల ఫిర్యాదు

హుజురాబాద్ ఆగస్టు 02 (ప్రజామంటలు)

హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ కూడలి, అమరవీరుల సాక్షిగా జనావాసాల్లో మద్యం దుకాణాల నిర్వహణతో ప్రజలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని అత్యంత ప్రధాన మైన అంబేద్కర్ కూడలి వద్ద రెండు మద్యం దుకాణాలు నడుస్తున్నాయి. ఈ రెండు దుకాణాలు నివాస ప్రాంతాలు, వ్యాపార కేంద్రాలుగా ఉన్న వీధుల్లో ఉన్నాయి. జనావాసాల్లో మద్యం దుకాణాల నిర్వహణ వలన ఆ వీధిలో బయటకు రావాలంటేనే మహిళలు, యువతులు, విద్యార్థినులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాము ప్రతిరోజూ మద్యం దుకాణాల వలన నరకం అనుభవిస్తున్నామని వాపోతున్నారు. మందు బాబులు రోడ్లపైనే నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు మందు బాబుల వీరంగం ఇక్కడ కనిపిస్తోంది. పాఠశాల విద్యార్థులు ఈ మందు షాపుల వద్దనుండి వెళ్లాలంటే జంకుతున్నారు. మద్యం దుకాణాల కారణంగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తుతోంది. వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిని అనుకుని ఈ మద్యం దుకాణాలు ఉండడం వలన రోడ్డు ప్రమాదాలు కూడా తరచూ జరుగుతున్నాయి. ఇక్కడే మందుబాబులు బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తుండడంతో... పారిశుధ్య సమస్య కూడా తలెత్తుతోంది. నివాస ప్రాంతంలో మద్యం దుకాణాల నిర్వహణతో తాము ఇబ్బందులు పడుతున్నామని, బయటకు రాలేక పోతున్నామని మహిళలు, పిల్లలు వాపోతున్నారు. ఈ మద్యం దుకాణాల పక్కనే దళిత బంధు లబ్దిదారుడొకరు ఫర్టిలైజర్ షాప్ ఏర్పాటు చేసుకున్నాడు. మద్యం దుకాణాల వలన ఈ ఫర్టిలైజర్ షాప్ మూతపడే పరిస్థితి వచ్చింది. పర్మిట్ రూమ్ లకు అనుమతి ఉన్నా...వాటి నిర్వహణ బాగులేక అవి వినియోగించుకోకుండా రోడ్లపైనే మద్యం సేవించడం జరుగుతోంది. అక్కడే బహిరంగంగా మూత్ర విసర్జన చేయడం తో పాటుగా ఇతర షాప్ ల ముందు న్యూసెన్స్ చేయడం అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకొంటున్నారన్నారు. ఈ విషయమై గతంలోకూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం కనిపించలేదని ప్రజలు,



మహిళలు వాపోతున్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యను ఎక్సయిజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై వార్డు నివాసితులు తరపున జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసారు. ప్రస్తుతం మద్యం టెండర్లను వేస్తున్న నేపథ్యంలో నివాస ప్రాంతంలో మద్యం దుకాణాలను ఎత్తివేసి వేరేచోటికి మార్చాలని, మహిళలకు, పిల్లలకు రక్షణ కల్పించాలని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఏరియాలో టెండర్ల కు అనుమతులు ఇవ్వకుండా నివారించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో చలో ఖిలాషాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



జనగామ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని బీఎస్పీ పిలుపునిచ్చింది. బహుజన్ సమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్ చార్జ్ జేరుపోతుల కుమార్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ లో జరిగిన సమావేశంలో ఐదు నియోజకవర్గాల ప్రత్యేక ఇంచార్జి వేముల కృష్ణ , జిల్లా ఇన్చార్జి నీర్మాల రత్నం పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 18న బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో ఖిలాషాపూర్ కార్యక్రమాన్ని బహుజనులంతా పాల్గొని విజయవంతం చేయాలని 2023 ఎన్నికల 5ప్రత్యేక అసెంబ్లీల ఇంచార్జీ వేముల క్రిష్ణ పిలుపునిచ్చారు. బుధవారం తుంగతుర్తి మండలకేంద్రానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఓ శుభకార్యానికి హాజరైన సందర్భంగా జనగామ జిల్లా నాయకులతో వేముల క్రిష్ణ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని ఆర్ఎస్పీ సూచించారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారంగా ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఛలో ఖిలాషాపూర్ భారీ బైక్ ర్యాలీలతో నిర్వహిస్తున్నామని, బహుజనవాదులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, అంబేద్కరిస్టులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధనలో భాగస్వాములు కావాలని జనగామ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. పెంబర్తి గ్రామం కాకతీయ కళాతోరణం నుండి కిలాషాపూర్ కోట వరకు "ఛలో ఖిలాషాపూర్'' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జనగామ జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిపడిగే చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ రవి, మూడు నియోజకవర్గాల ఇంచార్జీలు, ఇరుగు మహేందర్, సోమరపు ఉపేందర్, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు, జిలకర రవికుమార్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు నాగులపల్లి అశోక్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, సీనియర్ నాయకులు ఆకారపు దేవన్న, భాస్కుల రాజు (మున్న) మండల అధ్యక్షులు, మామిడి సుధాకర్ చేతల అశోక్ పిల్లుట్ల, నీలాద్రి ముస్త్యాల కృష్ణంరాజు, ఆకారపు అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల కోసం 108 వాహనానికి జెండా ఊపి ప్రారంబించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





బీర్పూర్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

బీర్ పూర్ మండల ప్రజల అత్యవసర ఆరోగ్య సేవల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మంజూరు చేసిన 108 వాహనాన్ని నేడు బీర్ పూర్ మండల కేంద్రంలో వాహనానికి జెండా ఊపి ప్రారంబించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కేడీసీసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామ్ చందర్ రావు, సర్పంచ్ శిల్ప రమేష్, మండల పార్టీ అధ్యక్షులు నారాపాక రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్, గ్రామ అధ్యక్షులు సుధాకర్, మాజీ అధ్యక్షులు ముక్క వెంకటేష్ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్, యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.430 పెరిగిన పల్లీ ధర



వనపర్తి,:వనపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగల మేలిమిరకం ధర కాస్త పెరగడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజులుగా తగ్గిన ధరలతో ఆందోళన చెందిన రైతులు గురువారం పలికిన గరిష్ఠ ధరతో ఊరట చెందారు. ఒక్క రోజు తేడాలోనే క్వింటా వద్ద రూ.430 పెరిగి రూ.8820 చొప్పున పలికింది.రూ.8390 పలికింది. గురువారం మార్కెట్‌కు 9066 బస్తాల పల్లీలను రైతులు తరలించారు. వీటిలో కనిష్ఠ రూ.5495, మాదిరి రకానికి చెందినవాటికి రూ.7290 ధర పలికినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి లక్ష్మయ్యగౌడ్ తెలిపారు. మదనాపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో మేలిమి రకానికి చెందిన వేరుశనగలకు గరిష్ఠ ధర రూ.8059 చొప్పున పలికింది. మార్కెట్‌కు 104.70 క్వింటాళ్ల (349 బస్తాల)ను రైతులు తీసుకొచ్చారని మార్కెట్ పర్యవేక్షకుడు చంద్రశేఖర్ తెలిపారు. కనిష్ఠ రూ.5,726 మాదిరి రకానికి రూ.6,879 చొప్పున రేటు పలికిందని ఆయన పేర్కొన్నారు. యార్డుకు తీసుకొచ్చిన వేరుశనగలను పరిశీలించి ఆయన రైతులతో మాట్లాడారు.

## పెద్దగట్టు జాతరకు ముమ్మర ఏర్పాట్లు



చివ్వెంల,:ప్రతి రెండేళ్లకోసారి జరగనున్న దురాజ్‌పల్లి పెద్ద(గొల్ల)గట్టు జాతరకు భక్తుల సౌకర్యార్థం ఆయా శాఖల అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 5 నుంచి ప్రారంభం కానుండగా.. భక్తులకు తాగునీటి కొరత లేకుండా గుడిచుట్టూ, గట్టుకింద నల్లాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇతర అవసరాలకు కోసం చిన్ననీటి ట్యాంకులకు, శాశ్వత మరుగుదొడ్ల గదులకు మరమ్మతులు చేశారు, తాత్కాలిక మరుగుదొడ్లను సిద్ధం చేస్తున్నారు. గట్టుపైన కోనేరుతోపాటు కిందనున్న పెద్ద కొనేరును శుభ్ర పరిచి నీటితో నింపుతున్నారు. వీధిదీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. భక్తులకు ప్రసాదంగా అందించే లడ్డూలనూ అక్కడే తయారు చేస్తున్నారు. ఆలయం, మెట్లకు రంగులద్దారు. ఆలయం చుట్టూ చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోనూ ఆట పరికరాలు బిగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

## ఇసుక రవాణాకు అడ్డుకట్ట



మెదక్: ప్రభుత్వ అనుమతి ఉందని ఓ గుత్తేదారు హల్దీ వాగు నుంచి ఇసుకను ఇష్టారీతిన తరలించడంతో మండల పరిధి జానకంపల్లి, సంగాయిగూడ తండా గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణానికి ఇసుక తెచ్చుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను అడిగితే స్పందించలేదని, గుత్తేదారులకు ఇష్టారీతిన అనుమతులు ఇవ్వడంతో అగ్రహం వ్యక్తం చేశారు. కొంగోడు - మంబోజిపల్లి మార్గంలో రాస్తారోకో చేసి సదరు కాంట్రాక్టర్ లారీలను నిలిపి వేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ.. సామాన్యులకు అనుమతి ఇవ్వని అధికారులు, ప్రభుత్వ పనుల పేరుతో గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా తరలించి, అమ్ముకుంటున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న గ్రామీణ ఠాణా ఏఎస్ఐ వెంకటయ్య సిబ్బందితో అక్కడికి వెళ్లి మాట్లాడారు. ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలున్నా, వాహనాలను అడ్డుకోవడం చట్ట విరుద్ధమని గ్రామస్థులకు నచ్చజెప్పారు. వారు ససేమిరా అనడంతో వాగ్వాదం జరిగింది. చివరకు గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## త్వరలోనే రైల్వే లైన్‌కు భూసేకరణ పూర్తి

సిరిసిల్ల: కొత్తపల్లి-మనోహరబాద్‌కు సంబంధించిన రైల్వే లైన్‌కు పెండింగ్ భూసేకరణను జిల్లాలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖకు చెందిన పరిశ్రమల పాలసీ ప్రోత్సాహక విభాగం ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశంలోని అన్ని జిల్లాల్లో పురోగతిలో ఉన్న రోడ్లు, రైల్వేలైన్లకు భూసేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కొత్తపల్లి- మనోహరబాద్ రైల్వేలైన్‌కు భూ సేకరణకు సంబంధించిన పూర్తయిందని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఇప్పటి వరకు తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామం వరకు భూ సేకరణ పూర్తయిందన్నారు. దీనిని రైల్వేశాఖకు అప్పగించినట్లు చెప్పారు. వేముల వాడ-నాంపల్లిలో భూసేకరణ పురోగతిలో ఉందన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న భూ సేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో ఇన్‌ఛార్జి డీఆర్‌వో శ్రీనివాస్‌రావు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఉపేందర్‌రావు, పర్యవేక్షకులు రమేశ్ పాల్గొన్నారు.



## డబుల్ బెడ్రూం అర్హుల జాబితా ప్రకటించండి

### - కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ



జగిత్యాల ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

గత ఏప్రిల్ నెలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కొరకు దరఖాస్తులు చేసుకొన్న వరైలో అర్హులు ఎవరో ప్రకటించకుండా మళ్ళీ ఇప్పుడు కొత్తగా దరఖాస్తులు చేసుకొమ్మని ప్రకటించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొన్నదని, గత ఏప్రిల్ నెలలో అధికారులు చేసిన క్షేత్రస్థాయి సర్వేలో అర్హులుగా తేలిన వారిపేర్లు ప్రకటించి మళ్ళీ కూత దరఖాస్తులు తీసుకోవాలని 35 వ వారడ కౌయన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కలెక్టర్ ను కోరారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 2 నెలలు గడిచినా, గృహానిర్మాణ శాఖ ఇంజనీర్ ఇప్పటివరకు అర్హుల జాబితాను వెల్లడించలేజదని, దీనితో దరఖాస్తుదారులు ఎంతో ఆవేదన చెందుతున్నారని ఆమె తెలిపారు. గతంలో చేసుకొన్న లబ్దిదారుల దరఖాస్తులను ఇంకా పూర్తిగా విచారించకుండానే కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అలాగే పెళ్ళికాని విషయంలో ఇండ్లు లేని వారి పేర్లు కూడా ఉన్నట్లు చూపిన తప్పుడు సమాచారం విషయంలో కూడా పొరపాట్లను సరిదిద్దలేదని, నిజమైన పేదవారికి, అర్హులైనవారికి మాత్రమే ఇల్లు చెందునట్లు నిసపాక్షికంగా సర్వే చేయించి, లబ్దిదారులకు న్యాయం చేయాలని జయశ్రీ కలెక్టర్ ను కోరారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు బదిలీ పిఆర్ టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనంద్ రావు



బుగ్గారం ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు తీసుకువచ్చే బాధ్యత పిఆర్ టియు టిఎస్ దే అని పిఆర్ టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావు అన్నారు. సభ్యత్వ నమోదు లో భాగంగా బుధ వారం బుగ్గారం మండలం బుగ్గారం, యశ్వంతరావుపేట్, శేకల్ల, మద్నూరు, సిరికొండ, వెల్గొండ చిన్నాపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఖాళీలలో, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల ఖాళీలలో భర్తీ చేసే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల అధ్యక్షులు చిట్నేని విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మండల కార్యదర్శి గుర్రం మహేష్ తిరుపతి, ఉప్పరి గంగయ్య, బుర్ర గంగాధర్, వివేక్, బాలగంగాధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బమ్మెర, జాఫర్ ఘడ్ టూరిజం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు):

జనగామ జిల్లా బమ్మెర, జఫర్ ఘడ్, టూరిజం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారావు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా టూరిజం ప్రాజెక్టు పనుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అందులో భాగంగానే పాలకుర్తి, వల్మీడీ, బమ్మెర, జఫర్గడ్, తదితర పర్యటక ప్రాంతాల అభివృద్ధి చేయుటకు ప్రత్యేక కార్యచరణ చరణ ద్వారా పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బమ్మెర, జఫర్ ఘడ్, లలో అంతర్గత రోడ్లు వసతి గృహాలు మెట్లు, కొండపై గుండం తదితర అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ల కు సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ తనకు నివేదిక అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యటక అధికారి గోపాల్ రావు, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, పురావస్తు శాఖ అధికారి నరసింహ నాయక్, సంబంధిత కాంట్రాక్టర్స్ తదితరులు ఉన్నారు.

# బీసీ కుల వృత్తులకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



జనగామ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

అంతరించిపోతున్న కుల వృత్తులదారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని పెట్టిందని జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక భ్రమరాంబ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయ కార్యక్రమంలో శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని, ఎంపికైన ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.1 లక్ష రూపాయల సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో లక్ష ఆర్థిక సహాయం కోసం సుమారు 5,258 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించిన పిదప 3,684 లబ్ధిదారు ఎంపికైనారని, ప్రస్తుతము దాదాపు 298, మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందించామని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులందరికీ హార్ధిక సహాయం మరో విడుదల అందించుటకు స్వయంగా నేనే తీసుకొంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అర్హులైన కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కులవృత్తులకు రూ.1 లక్ష సహాయ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. భారతదేశం మొత్తం గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఫలాలను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లోనే పట్టణాల్లో మన హైదరాబాద్ గ్రీన్ సిటీగా రికార్డు సృష్టించిందని తెలిపారు. గత పాలకులు తెలంగాణ ఇస్తే ఏమి సాధిస్తారు అని ఎద్దేవా చేసిన వాళ్లే ఇప్పుడు అభివృద్ధిని చూసి ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం ద్వారా రాష్ట్రంలో సుమారు 8 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. కాలేశ్వరం నిర్మాణం ద్వారా రికార్డు సృష్టించి దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూడడమే నూలువెత్తు నిదర్శమని అన్నారు. ఆర్టీసి ఉద్యోగుల కష్టాలను గుర్తించి , ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు, అర్హులైన వారికి పెన్షన్లు అందిస్తూ రాష్టం సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఆర్డిఓ మురళీ కృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి లు, సిద్దిపేట, జనగామ మురళీ, రవీందర్, నియోజకవర్గం లోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జనగామ పట్టణంలోని కౌన్సిల్ మెంబర్స్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కోటి గాజుల పూజ మహోత్సవం





అంబర్ పేట ఆగస్టు 02 (ప్రజా మంటలు)

అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం హైదరాబాదులోని అంబర్ పేట్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో కోటి గాజుల పూజ మహోత్సవం బుధవారం ప్రారంభమైంది. ఉదయము గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవాచనము, అంకురారోపణము, రిత్విక్ వర్ణం, నవగ్రహ పూజ, మంటపారాధన, సకల కార్యసిద్ధికై లక్ష్మీ గణపతి హెూమము, సాయంత్రము మహన్యాస పూర్వక రుద్రాభిషేకం మాతలచే శ్రీ వాసవిమాత కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం సాయంత్రం ప్రదోష పూజ నిర్వహించారు .అమ్మవారి నామస్మరణతో వేదిక ప్రాంతమంతా మారుమోగింది .భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తాడ్బంద్ ఆలయ భక్త బృందం చే భజన కార్యక్రమం కొనసాగింది .విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు వైదిక కార్యక్రమాలు పార్నంది. చంద్రశేఖర్ శర్మ, సిరిసిల్ల. రాంప్రసాద్ శర్మ, మధు. గౌతమ్ శర్మ, మోతే. సాయి శర్మ, కొరిడే. గణేష్ శర్మ కశుజ్జుల. చంద్రశేఖర్ శర్మ, నిర్వహించగా వాసవి క్లబ్, వనిత సభ్యులు, ఇరుకుల్ల నాగభూషణం పద్మజా దంపతులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ప్రారంభమైన త్రయాహ్నిక పంచకుండాత్మక శక్తి యాగం





కోరుట్ల టౌన్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు )

అధిక శ్రావణ మాసము మరియు పురుషోత్తమ మాస సందర్భంగా లోక కళ్యాణార్థము శ్రీవిద్యా సేవా సమితి ఆధ్వర్యంలో కోరుట్ల లోని స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయములో నేటి నుండి (02-08-2023 బుధవారము) నుండి 05-08-2023 శనివారము వరకు త్రయాహ్నిక పంచకుండాత్మక శక్తి పంచాయతన యాగం ప్రారంభిస్తున్నామని నిర్వాహకులు పాలెపు రాజేశ్వర శర్మ, పాలేపు శ్యామ్ సుందర్ శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాసంలో చేసే జప, పూజా మరియు దానాలకు చాలా విశిష్టత కలిగి ఉంటుందని ఈ మాసం పురుషోత్తమ మాసంగా కూడా పిలువబడుతుందని అన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన మాసంలో శక్తి స్వరూపిణి అయిన ఆ లలితా పరాదేవతను పూజించడం వల్ల కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం గణపతి, గౌరీ మరియు పుణ్యాహవాచనం ఆ తర్వాత గో పూజ అనంతరం సర్వతో భద్ర మండల రచన కళశ స్థాపన వేద పండితుల సమక్షంలో ప్రారంభంఅయింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బ్రహ్మశ్రీ పాలెపు నర్మద రాజేశ్వరశర్మ, శ్యామ్ సుందర్ శర్మ, బీర్నంది భానుమూర్తి, సేనాపతి ప్రవీణ్ కుమారాచార్య, చంద్రశేఖర శర్మ, నితిన్ కుమార్, సతీశ్ పాండే, సాయికిరణ్ శర్మ, రాజేంద్ర ప్రసాద్ శర్మ, వెంకటరమణ, నరసింహ మూర్తి, అరుణ్ శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు, కాల్వగడ్డ శ్రీరామలింగేశ్వర ఆలయసభ్యులు, పుర ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కల్లుకు డిమాండ్, వృత్తికి భద్రత, అభివృద్ధికి ప్రభుత్వం కృషిట్యాడీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్





జనగామ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీతకు డిమాండ్ వృత్తికి భద్రత కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కల్లు గీతలో గీతకార్మికుల సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామంలో ఇటీవల వృత్తి ప్రమాదంలో గాయపడ్డ కల్లు గీత కార్మికుడు కుర్రెముల మధుసూధన్ కి ట్యాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, కెజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ తక్షణ సహాయంగా 15 వేల రూపాయల చెక్కు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ....కల్లుకు డిమాండ్ వృత్తి రక్షణ వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. త్వరలో ప్రభుత్వం ప్రమాదాల నివారణకు సేఫ్టీమోకులు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేశారు. పాపన్న కీర్తిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని దానికోసం పాపన్న జయంతిని వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం అందరికీ తెలుసునని భవిష్యత్తులో పాపన్న ఆశయాన్ని మరింత ముందుకు తీసుకు పోవడం కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెజికెఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు బస్వాగాని మహేందర్, వెంకటేష్, సొసైటీ అధ్యక్షులు కొయ్యడ రామలింగం, కొయ్యడ చంద్రయ్య, కోయ్యడ చిన్న సోమయ్య, అంబాల యాదగిరి, బెల్లంకొండ సోమనాథం, కొయ్యడ నర్సయ్య, కరెముల రఘు, లక్ష్మీనారాయణ, కోతి వెంకన్న పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి

జనగామ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

అసెంబ్లీ సమావేశాలలో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ బిల్లును



ప్రవేశపెట్టాలని నవ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి, మండల స్థాయి జిల్లా పరిషత్ లలో మున్సిపాలిటీలలో దివ్యాంగులకు కో ఆప్షన్ మెంబర్లుగా అవకాశం కల్పించాలని, రైతు బీమా మాదిరిగా దివ్యాంగులకు దివ్యాంగ భీమా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాయరపు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి బండ దేవయ్య, శ్రీధర్, మోడం రాజు, కాసు కనకయ్య, శివరాత్రి రవి పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణ నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో 520 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రూ. 49.14 లక్షలతో ఎలక్ట్రికల్ వర్క్స్ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, డిఈ లు రాజేశ్వర్, మిలింద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు

## జనగామ రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో అన్నదానం



జనగామ ఆగస్టు 02 (ప్రజామంటలు)

మానవతా దృక్పథంతో రాజన్న యువసేన జనగామ జిల్లా అధ్యక్షుడు బండి రాకేష్ గౌడ్ తమ్ముడైన కీర్తిశేషులు బండి రవితేజ జయంతి సందర్భంగా జనగామ రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, స్థానిక శ్రీనివాస్, జోగు ఉదయ్, జపాల సంతోష్ సాయిరాం, రంజిత్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, నామాల సిద్దులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



మహాదేవపూర్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓకే కుటుంబానికి చెందిన వృద్ధ దంపతులు కొట్టాల మల్లమ్మ భర్త: అంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోచన్న, గుంపుల రవి, మాడెం రాములు, గుంపుల వెంకన్న తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు



బీర్పూర్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)

బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది నాయకులు కేడీసీసీ జిల్లా సభ్యులు ముప్పాళ్ళ రామ్ చందర్ రావు గారి ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్స్ బిఆర్ఎస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి సభ్యులు కొలుముల రమణ, గర్షకుర్తి రమేష్, ఉప సర్పంచ్ హరీష్, గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్, వైస్ ఎంపీపీ సురేందర్, శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని అమ్మాయిలు ఎక్కడ

దేశంలోని అనేక ప్రాంతాల్లో మహిళలకు మిస్సవుతున్న ఘటనలు చోటుచేసుకుంటేనే ఉన్నాయి. అందులో కొన్ని కేసులను పోలీసులు ఛేదిస్తే చాలావరకు కేసులు ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయిన పరిస్థితి ఉంది. ఈ మిస్సింగ్ కేసు ఘటనలు చాలావరకు ఓ మిస్టరీగానే ఉండిపోతున్నాయి. ఎవరూ, ఎక్కడ, ఎందుకు కిడ్నాప్ చేస్తున్నారనే విషయాలపై ఇప్పటికీ స్పష్టత లేకుండా పోయింది. అయితే దేశంలో మహిళల మిస్సింగ్ కేసులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడించింది. మహిళల మిస్సింగ్ కేసుల్లో మానవ అక్రమ రవాణా బారిన పడుతున్న వారే ఎక్కువ.మానవ అక్రమ రవాణాలో శ్రమ, లైంగిక దోపిడీ ప్రధానంగా కనిపిస్తున్నాయి. విద్య, ఉపాధి అవకాశాలు లేకపోవడం, బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం కూడా కారణాలుగా కనిపిస్తున్నాయి.ఈ మిస్సింగ్ కేసుల నమోదు దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఒకేలా ఉండే అవకాశం లేదు. కొన్ని ప్రాంతాల్లో తక్కువ కేసులు, మరికొన్ని ప్రాంతాల్లో చాలా ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి.దేశంలో కొన్ని ప్రాంతాల్లో మిస్సింగ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అలాంటి ప్రాంతాలు, మానవ అక్రమ రవాణాకు ప్రారంభ స్థానంగా గానీ, లేదంటే గమ్యస్థానంగా గానీ ఉంటున్నాయి. అలాంటి చోట ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి.దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి సేకరించిన సమాచారంతో ప్రచురించే 'క్రైమ్ ఇన్ ఇండియా' నుంచి వివరాలు సేకరించి ఎన్సీఆర్బీ రిపోర్ట్ రూపొందిస్తోంది.దేశంలోని మహిళల మిస్సింగ్ కేసులో మహారాష్ట్ర టాప్‌లో ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.2021లో మహారాష్ట్రంలో 56,498 మంది మహిళలు మిస్ అయ్యారని చెప్పారు.

ఈ మిస్సింగ్ కేసుల్లో టాప్ 5 రాష్ట్రాలుగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాలు నిలిచాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లో గడిచిన మూడేళ్లలో 72,767 మంది అదృశ్యం అయినట్లు కేంద్రం తెలిపింది.ఏపీలో 2019 నుంచి 2021 వరకు మూడేళ్ల కాలంలో మొత్తం 7,928 బాలికలు.. 22,278 మహిళలు అదృశ్యమైనట్లు పేర్కొంది.2019లో 2,186 బాలికలు 6,252 మహిళలు2020లో 2,374 బాలికలు 7,057 మంది మహిళలు2021లో 3,358 బాలికలు, 8,969 మంది మహిళలు అదృశ్యమైనట్లు కేసులు నమోదైనట్లు పేర్కొంది.అటు తెలంగాణలో సైతం మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులు మరింత ఎక్కువగా ఉన్నట్లు హోంశాఖ గణాంకాలు వెల్లడించాయి. 2019 నుంచి 2021 వరకు మూడేళ్లలో తెలంగాణలో మొత్తం 8,066 మంది బాలికలు, 34,495 మహిళలు అదృశ్యమయ్యారు.2019లో 2,849 మంది బాలికలు, 10,744 మహిళలు2020లో 2,232 మంది బాలికలు, 10,917 మంది మహిళలు 2021లో 2,994 మంది బాలికలు 12,834 మంది మహిళలు మిస్సయినట్లు కేసులు నమోదయ్యాయని కేంద్రం తెలిపింది.కుటుంబ సభ్యులు నిత్యం కలిసి సంతోషంగా జీవిస్తుంటారు.. వారిలో ఒకరు అదృశ్యమైతే ఆ బాధ అంతాఇంతా కాదు. అదే ఆడబిడ్డ అదృశ్యమైతే సమాజంలో ఏమి చెప్పాలో తెలియని మరింత బాధ. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే వారు మృతి చెందారని కొంతకాలం కుమిలిపోయి ఆ బాధను క్రమేపీ మర్చిపోతారు. అదృశ్యమైన వారి విషయంలో ప్రతిక్షణం నరకయాతన ఆ కుటుంబ సభ్యులు అనుభవించాల్సిందే.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## ప్రాధాన్యత -కథ....



అది రామాపురం అనే గ్రామం ఇది ఒక మేజర్ పంచాయితీ . ఆదాయ వనరులకు కొదువ లేదు. ఆ గ్రామంలో నీటితో కళకళలాడే బావులు, చెరువులు, వాగులు ఉన్నాయి . పచ్చని పంట పొలాలతో చూడముచ్చటగా ఉండేది ఆ గ్రామం.

5 సం।ఎరాలకు ఒకసారి వచ్చే సర్పంచ్ ఎన్నికలు ఈసారీ వచ్చాయి. అభ్యర్దులు రకరకాల హామీలు ఇస్తున్నారు. ఒక సర్పంచ్ అభ్యర్థి ఇంటికో బోరు వేయిస్తాను, ఎకరానికో బోరు త్రవ్విస్తాను అని ఎన్నికల హామీ ఇచ్చాడు.మరొక అభ్యర్థి చెరువులు త్రవ్విస్తాను,చెక్ డ్యాములు కట్టిస్తాను,బంజరుభూముల్లో మొక్కలు నాటిస్తాను తద్వారా జలం స్థిరీకరించబడి ఇంకా ఎక్కువ పంటలు పండుతాయి మన ఊరు సుభిక్షంగా ఉంటుంది నాకే ఓటెయ్యండి అని అభ్యర్థిస్తున్నాడు.ఇంటికో బోరు అని వరాలు ఇచ్చిన అభ్యర్థి సర్పంచ్ గా ఎన్నికయ్యాడు. ఇచ్చిన మాట ప్రకారం ఇంటికో బోరు, ఎకరం పొలానికి ఒక బోరు చొప్పున ఊరంతా వేయించాడు. ప్రజలు ఎంతో సంతోషించారు. నచ్చినపుడు నీరు లభిస్తుంది. పొలాల్లో రెండు పంటలు పండిస్తున్నారు.

ఇలా ఓ పది సంవత్సరాలు బాగానే గడచి పోయాయి. తమ కాళ్ళదగ్గరే నీరు లభిస్తున్నందువలన నీటిని ఇష్టానుసారంగా వాడుకోవడం, వృధా చేయడం చేశారు.

ఆ ఊరి చుట్టూ ఉన్న చెరువులు బాగు చేయకుండా వదిలి వేశారు. వాగులు, ఏరులు లోని నీరును అడ్డుకట్టలు వేయకుండా వృధాగా వదిలేశారు. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. 20 అడుగుల్లో లభించే నీరు 400 అడుగులు వరకు వెళ్ళినా నీరు దొరకని పరిస్థితి నెలకొంది. క్రమక్రమంగా ఆ ఊరికి నీరు అందని పరిస్తితి వచ్చి కరువు బారిన పడి ఊరిలో బ్రతకలేక చాలామంది బ్రతుకు తెరువు కోసం ఊరు వదలి పోవలసి వచ్చింది. ప్రకృతి వనరులను ప్రాధాన్యత క్రమంలో ఉపయోగించకపోతే పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లో వనరులను పెంచి పంచిన వారినే గెలిపించి మన ఊరి అభివృద్ధికి బాటలు వేసుకుందాము అని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే పెద్దలు అన్నారు"కూర్చుని తింటే కొండలైనా తరిగిపోతాయి అని"

### తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత ప్రియంవద.

## ఆగస్టు 3...దాయం ప్రియంవద వర్ధంతి



దరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్య మంగా. కూడా పిలుస్తారు. నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లోని దొరల వరకూ సాగిన అణచివేత విధానాలకు నిరసనగా తెలంగాణ సాయుధ పోరాటం పురుడు పోసుకుంది. వెట్టి చాకిరి, భావ వ్యక్తీకరణపై తీవ్ర ఆంక్షలు, మాతృ భాషలపై అణచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు వంటి ఎన్నో పరిణామాలు పోరాటానికి నేపథ్యంగా నిలిచాయి.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం దక్షిణాసియాలో, భారత దేశంలో స్వాతంత్ర్యానంతరం జరిగిన తొలి సాయుధ రైతాంగ తిరుగు బాటుగా జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. ఆ విధంగా అది ఎన్నో సాయుధ పోరాటాలకు, ఉద్యమాలకు ఈ పోరాటం స్ఫూర్తి దాయకంగా నిలిచింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల, భూస్వాముల, దేశముఖ్ దోపిడీకి, అణిచివేతకు, హింసకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటమిది. దేశంలోనే తొలిసారిగా భూ సమస్యను బలంగా ముందుకు తెచ్చి భూ సంస్కరణల చట్టానికి నాంది పలికిన పోరాటమిది. తెలంగాణలో ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ప్రతిపల్లె, ప్రతి గడప సాయుధ పోరులో మమేకమైనవే. దొడ్డి కొమరయ్య అమరత్వం నుంచి ప్రారంభమైన పోరులో వేలాదిమంది పోరాట యోధులను నిజాం పోలీసులు, రజకార్లు, భూస్వాములు, గుండాలు హత మార్చిన హృదయ విదారక నేపథ్యం.

ఓ పోరాటం మామూలు వ్యక్తి నుండి మేధావుల వరకు ఆడమగ తేడా లేకుండా ఎందరినో కదనరంగం లోకి ఆకర్షించింది. అలాంటి వారిలో దాయం ప్రియంవద ఒకరు.

దాయం ప్రియంవద (1928 – ఆగస్టు 3, 2013) తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన మహిళ. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి సోదరి. భీమిరెడ్డి నరసింహారెడ్డి, శశిరేఖ, మల్లు స్వరాజ్యం తదితర ఉద్యమ కారులంతా ప్రియంవద సమీప బంధువులు. నల్గొండ జిల్లా, తుంగతుర్తి మండలం వెంపటి సమీపంలోని తూర్పుగూడెంలో 1928లో లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. ప్రియంవదది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. రష్యన్ సాహిత్యం, గోర్కి నవలలు, రెండో ప్రపంచ యుద్ధం గురించి వెలువడిన పుస్తకాల పట్ల ఆసక్తిని కలిగి చదవడం వల్ల నాటి సమకాలీన పరిస్థితిని ఒంట పట్టించు కున్నారు.

సుశిక్షితురాలైన గెరిల్లా సైనికురాలు ప్రియంవద తెలంగాణ సాయుధ పోరాటంలో కాలూనారు. 1943 సంవత్సరంలో 15ఏళ్ళ వయసు లోనే అన్న రాజిరెడ్డితో కలిసి ఖమ్మం ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దాయం రాజిరెడ్డి లతో కలిసి సూర్యాపేట ప్రాంతంలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. గెరిల్లా సైనికురాలిగా ఆయుధం పట్టడానికి ముందు ఆమె విజయవాడలో ఆత్మరక్షణ, ఆయుధశిక్షణ పొందారు. సాయుధ పోరాటంలో గాయపడ్డ యోధులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఆరోగ్యసేవిక (నర్సింగ్) ట్రైనింగ్ పొందారామె.

పదిహేనేళ్ల ప్రాయంలో ఆమె ఉద్యమం పట్ల ప్రభావిత మైనారు. స్త్రీల సమస్యలపై, రైతు కూలీల సమస్యలపై అన్నతో కలిసి ఉద్యమ బాట పట్టారు. 1952లో జరిగిన ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. మహిళా హక్కుల సాధన, బాల్య వివాహాల నిర్మూలన, బాలికా విద్య కోసం ఉద్యమం చేపట్టారు. మహిళల కూలీరేట్ల పెంపు కోసం ఆమె రాజీలేని పోరాటం సాగించి, పెద్ద రైతు కుటుంబ నేపథ్యం కలిగిఉన్న అర్ధశేరు వడ్లు మాత్రమే ఉండే రోజు కూలీని, రెండుశేర్ల వడ్లు కూలీగా ఇప్పించారు.

ఆంధ్రమహాసభలు వరంగల్, ఖమ్మంలో జరిగిన తర్వాత అన్న రాజిరెడ్డిను భువనగిరి ప్రాంతంలో పార్టీ ఆర్గనైజర్‌గా నియమించారు. ఇబ్బందుల్లో ఉన్న రాజిరెడ్డికి తోడుగా కొలనుపాక జైన మందిరంలో నడిపే స్కూలులో యాభై రూపాయల జీతంతో టీచర్‌గా చేరారు. అక్కడ ఒక సంవత్సరంపాటు పనిచేశారు. ఆసమయంలో వీరి కుటంబంపై ప్రభుత్వం నిషేధం విధించడంతో 1944లో విజయవాడ వెళ్లారు. అక్కడ జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభకు వలంటీర్‌గా పనిచేశారు. ఆ తర్వాత వివిధ గ్రామాలకు వెళ్లి తెలంగాణ సాయుధ పోరాటం గురించి ఆడవాళ్లలో చైతన్యం కలిగించారు.

నల్గొండ జిల్లాలో పలు గ్రామాల్లో తిరిగి, పోరాట వ్యూహాల గురించి సమాజంలో స్త్రీలకుండే ఇబ్బందులు, వాటిని ఎదుర్కొనే పద్దతులను గురించి, ఉత్తేజ ప్రసంగాల ద్వారా వివరించే ప్రయత్నాలు చేశారు. చదువు విషయంలో ఎవరైనా ముందుకొస్తే వాళ్ళకు పాఠాలు చెప్పారు. ఊళ్ళల్ల రజాకార్ల ఒత్తిడి ఎక్కువగా ఉన్న సమయంలో అమ్మను, నాన్నను చూసేందుకు సొంతూరుకు వెళ్ళిన విషయం తెలుసుకున్న పోలీసులు రాత్రి సమయంలో స్టేషనుకు, ఆపై తుంగతుర్తి క్యాంపుకు, తర్వాత సూర్యాపేటకు, చివరకు హైదరాబాద్ తరలించి, చంచల్‌గూడ జైల్లో బంధించారు. మూడు నెలల తర్వాత బయటికి

జైలు నుంచి వచ్చిన ఆమె ఆయుధాలు పట్టి కాల్చడం నేర్చుకున్నారు. దళంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా పరోక్షంగా మాత్రమే సహాయం అందించారు. మరోసారి స్వంత ఇంటి లో అరెస్టయి సికింద్రాబాద్ కంటోన్మెంట్ జైలుకు, ఆనంతరం వరంగల్ జైలుకుపంపబడ్డారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జైళ్ళలోనూ ఆమె జైలు జీవితం గడిచింది. ఎంచుకున్న లక్ష్య సాధన కోసం ఆమె వివాహం చేసుకోక ఒంటరిగానే బతికారు. ఉద్యమ రోజుల్లో ప్రజలకు అత్యంత దగ్గరగా గడిపిన ఆమె చివరి రోజుల్లో ప్రజా జీవితానికి దూరంగా జీవిస్తూ 2013, ఆగస్టు 3 న తుది శ్వాస విడిచారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# అనగారిణ ప్రజల" బతుకు"లను చిత్రించిన నవల?

"రాయి మీద రాయిని కూర్చినావు సరే. అది గట్టిగా ఉండడానికి ఆలోచించు. అది కూలిపోతే అపాయము వస్తుంది బేటా.. సీకటి గుహలో దారి ఎతుక్కుంటు పోమాకు బిడ్డా. ఆ సుడి నిన్ను ఎత్తుకొని పోతాది.. " (పుట183) అని మొహర్రం పండుగ నాడు పీరి లను ఎత్తుకొని మల్లప్ప ఇంటికి ముందుకు వచ్చిన నానప్ప మీద దేవుడు పూని గొంతెత్తి అరిచినాడు.

గీతానాగభూషణ గారు కన్నడ భాషలో వెలువరించిన 480 పేజీల బదుకు అనే నవలను ప్రొఫెసర్ కే. ఆశాజ్యోతి గారు తెలుగులోనికి 'బతుకు' పేరుతో అనువాదం చేశారు.

బతుకు నవల కథ నిజాం ప్రభుత్వం కాలంలో ప్రారంభం అవుతుంది. సుబేదార్, జమదారా, నాటికారు, వాలికారు, తలారి అని సర్కారు పనులు చేసేవారికి పనికి తగినట్టుగా వారి పేరుకు ముందు వీటిని జోడించే వారు.

బతుకు నవల ఇతివృత్తం అంతా కలబుర్గి జిల్లా శివల్లి గ్రామం కళగేరి ప్రాంతంలో నడుస్తుంది.

మల్లప్ప తండ్రి ఆ గ్రామ జమదార. తల్లి తండ్రి కి ఒక్కడే కొడుకు మల్లప్ప. మల్లప్ప సౌందర్యం శిల్పి మలచిన శిల్పం లాగా ఉంది. గుబురు మీసాలు, విశాలమైన నుదురు, నల్లటి మూర్తిల ఉన్న మల్లప్ప చిరునవ్వు చూసి ఆడవాళ్ల గుండె ధ్వని పెరుగుతుంది. కళగెరిలో మల్లప్ప ఓరచూపు, చిరునవ్వుకు జీవితాన్నే ముడుపుగా సమర్పించు కోవడానికి స్త్రిలంత వరుసకడుతారు.

మల్లప్ప కు వారసత్వంగా వచ్చిన పదవి జమదార. గ్రామానికి సేవ చేస్తున్నందుకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి ఉంది. ఇనాం భూమి తో పాటు మల్లప్ప కు వారసత్వంగా వచ్చిన తోట భూమి కూడా ఉంది.

మల్లప్ప ఇంటి పేరుతో కాకుండా పదవిని పేరుకు ముందు చేర్చి జమదార మల్లప్ప అని పిలువడంతో అదే పేరు స్థిరపడిపోయింది.

జమదార మల్లప్ప కు ఇద్దరు బిడ్డలు.పెద్ద బిడ్డ శాణమ్మ, చిన్న బిడ్డ కాశమ్మ.ఒక కొడుకు కళ్యాణ్.పెద్ద బిడ్డ శాణమ్మ ను కలబుర్గి లోని పరిశ్రమ లో పని చేసే హోలప్పకు ఇచ్చి పెండ్లి చేస్తారు. చిన్న బిడ్డ కాశమ్మ లింగరాజు ను ప్రేమిస్తుంది. లింగరాజు షావుకారు గురులింగప్ప కొడుకు. గురులింగప్ప పెద్ద భూస్వామి. వడ్డీ వ్యాపారి. ధనవంతుడు. గురులింగప్ప కు లింగరాజు ఒక్కడే కొడుకు. లింగరాజు కలబుర్గి లో చదువు ముగించుకుని గ్రామానికి వస్తాడు. మొదటి సారి చూసినప్పుడే కాశమ్మ మీద మనసు పడ్డాడు లింగరాజు. "కాశీ నిన్ను ఇష్టపడుతున్నాను నిన్ను పెండ్లాడుత" అని లింగరాజు అన్నప్పుడు "మీరు సావుకార్లు.. నేను బీదదాన్ని... మీరు పై వాల్లు... మీది పెద్ద కులం.. నేను కళగెరిలోని కడజాతిపిల్లను... మీకు మాకు సరి సమానమా" (పుట 94) అని లింగరాజు ప్రేమను కాశమ్మ తిరస్కరిస్తుంది.

కాశమ్మ మంచి అందగత్తె. కాశమ్మ శరీరంలోని అవయవాలను వర్ణిస్తూ కాశమ్మ కు దగ్గర అవుతాడు లింగరాజు. లింగరాజు ను నమ్మింది కాశమ్మ. లింగరాజు మీద కాశమ్మ ప్రేమ పెంచుకుంది.

కాశమ్మ ప్రేమ ను జమదార మల్లప్ప అంగీకరించలేదు. కాశమ్మ ను ఉంపుడు గత్తెగా ఉంచుకుంటాడ్టె గాని పెళ్లంగా మాత్రం చేసుకోడనేది జమదార మల్లప్ప అనుమానం.




కాశమ్మ ను మార్తాండ కు ఇచ్చి పెళ్ళి చేశారు. మార్తాండ పరిశ్రమలో ఉద్యోగి. కాశమ్మ మీద మార్తాండ విపరీతమైన ప్రేమను పెంచుకుంటాడు.

లింగరాజు కు పెళ్ళి అయింది. కొడుకు పుట్టాడు. శాణమ్మ కూతురు బంగారిని కళ్యాణ్ కు ఇచ్చి పెళ్ళి చేశారు. కళ్యాణ్ కు బంగారి మేనకోడలు. బంగారికి అంటే కళ్యాణ్ కు ప్రేమ, కళ్యాణ్ కు బంగారి అంటే ప్రేమ. ఒకరోజు కాశమ్మ ను లేపుక వచ్చిన లింగరాజు ఊరి బయట తన తోటబంగ్లలో ఉంచినాడు.

జమదార మల్లప్ప జీర్ణించుకోలేక పోయాడు. జమదార మల్లప్ప చేతికి ఎముక లేదు. పుట్టింది బోయ కులం లోనే అయినా ఎంతో మందికి సహాయం చేశాడు. జమదార మల్లప్ప ఊల్లో అందరికి కావలసిన వాడు. కరవు కాలం వస్తే డబ్బున్నొల్లు, లేనొల్లు అనే బేదం లేకుండ ప్రజలకు జొన్నలు పంచే వాడు. ఈడిగొళ్ల(గౌండ్లొల్లు)కు ఎంతో సహాయం చేశాడు. జమదార మల్లప్పకు మొహర్రం నాడు'రాయి మీద రాయి కూర్చినవు' దేవుడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినాయి. లింగరాజు కోసం కాశమ్మ తన భర్తను వదిలేసింది. కాశమ్మ కోసం లింగరాజు అతని భార్యను వదిలేయలేదు. పైగా భార్యను ఇంట్లోనే పెట్టుకున్నాడు. కానీ కాశమ్మ ను మాత్రం ఊరికి దూరంగా తోట బంగ్లాలో ఒక ఉంపుడు గత్తెగా ఉంచుకున్నాడు. కాశమ్మ ను భార్యగా స్వీకరించలేదు.

పరువు ప్రతిష్టలకు విలువ ఇచ్చేవాడు జమదార మల్లప్ప. కాశమ్మ ఉంపుడు గత్తెగా ఉండటాన్ని తట్టుకోలేక పోయాడు. జమదార మల్లప్ప కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

కుటుంబ భారం కొడుకు కళ్యాణ్ పై పడింది. చేయని తప్పుకు కళ్యాణ్ కు పద్నాలుగేళ్ల జైలు శిక్ష పడింది. కాశమ్మ చేసిన తప్పుడు పనికి కుంగిపోయిన జమదర్తి మల్లవ్వ భర్త మరణంతో మరింత మానసికంగా కుంగిపోయింది. కొడుకు జైలుకు వెళ్లడంతో పిచ్చిదై పక్షవాతంతో మంచం పట్టింది.

ఇనాం భూమి పోయింది. వారసత్వంగా వచ్చిన భూమి మాత్రమే ఉంది. కళ్యాణ్ ను జైలు నుంచి విడిపించడానికి వకీలు ఫీజులకు కాశమ్మ దగ్గర భూమి తాకట్టు పెట్టే విధానం చదువుతుంటే హృదయము తరుక్కుపోతుంది. కళ్యాణ్ జైలు నుంచి రావడానికి పద్నాలుగేళ్లు పడుతుంది.

మొగుడు ఉండి బంగారి ముండతనం అనుభవించవలసి వస్తుంది. యవ్వనంలో ఉన్న బంగారి రోజు రాత్రి తన భర్తను గుర్తు చేసుకుంటూ పడే విరహ వేదన చూస్తుంటే ప్రబంధాల్లోని నాయికలు గుర్తుకు వస్తారు.

బంగారి అందాన్ని చూసిన చాలా మంది ఆమెను అనుభవించాలని చాలా రకాల ప్రయత్నాలు చేశారు. "నువ్వు ఒప్పుకుంటే ఒక రాత్రి నీతో గడుపుత" (పుట 421) అంటూ డబ్బు, భూమి ఆశ చూపి ఆర్థికంగా ఆదుకుంటామని అన్నప్పుడు బంగారి తిరస్కరించిన విధానం ఆలోచింప చేస్తుంది.

కళ్యాణ్ బంగారి ల కొడుకు సణ్ణమల్ల కలబుర్గి లో చదువుకుంటు తండ్రి హంతకుడని, తండ్రి పేరు చెప్పుకోవడానికి ఇష్టపడలేదు. మరాఠీ అమ్మాయిని పెండ్లి చేసుకొని తల్లి తండ్రులకు ఊరుకు దూరంగా ఉంటాడు.

కుటుంబం దయనీయమైన స్థితిలో ఉంది. బంగారి తాటి(వనం) తోపులోకి వెళ్లి తాటి మట్టలను, తాటి కమ్మలన తెచ్చి చీరి బుట్టలు, చాపలు అల్లి ఊర్లు తిరిగి అమ్ముతు కుటుంబాన్ని నెట్టుకొస్తుంది.

బుట్టలు,చాపలు అల్లడం కొరవ స్థీల వృత్తి. ఒక బోయ స్త్రీ, పైగా జమదార కోడలు ఇలాంటి వృత్తి చేపట్టడం గ్రామస్థులకు నచ్చలేదు. బంగారి మాత్రం ఎవరి మాటలను పట్టించుకోలేదు. తన పని తాను చేసుకుంటూ వెళ్లింది.

బంగారి తాటి మట్టల కోసం తాటి వనం (తోపు) లోనికి వెళ్లినప్పుడు అలసి పోయిన బంగారికి ఈడిగ (గౌండ్ల) సాబయ్య బంగారికి కల్లు వంపుతాడు. "సాలుమామా... శరబత్తులాగుంది... సానా రుచిగ ఉంది " (పుట 420) అంటుంది బంగారి. కల్లుతాగితే ఇవ్వడానికి బంగారి దగ్గర ఏమి లేవని గమనించిన గౌండ్ల (ఈడిగ) సాబయ్య జమదార మల్లప్ప నుంచి తాము ఏ విధంగా లబ్ధి పొందినామో బంగారికి వివరిస్తాడు. గౌండ్లొల్ల (ఈడిగల) నివాసం తాటి(వనం)తోపులోనే. అందువల్ల ఊరి జనాలతో సంబంధాలు చాలా తక్కువ. ఊరి జనాలు తాటి (వనానికి)తోపుకు వెళ్లినప్పుడు (గౌండ్లొల్లకు) ఈడిగలకు కావలసిన వస్తువులు తీసికొని వెళ్లేవారు. ఈడిగలు (గౌండ్లొల్లు) దుడ్డుకు (డబ్బుకు) కల్లు అమ్మేవారు కాదు. అది (కల్లు) వాల్ల ఇంటి దేవత. అమ్ముకోకుడదు అన్నది వాల్ల నమ్మకం. (పుట 419) భారత దేశంలో జజ్ మాని సిస్టమ్ ఎలా ఉండెనో కళ్లముందు కనిపిస్తుంది. బతుకు నవల తాటితోపు (వనం) లో కల్లు తాగుతున్న సందర్భంలో ప్రారంభం అవుతుంది. నవల అంతట కల్లు తాగడం వల్ల కలిగే మంచి, చెడులు కల్లు పారించే ఈడిగల (గౌండ్లోల్ల) బతుకుల గురించి ప్రొఫెసర్ కే. ఆశాజ్యోతి గారు చాలా చక్కగా అనువాదం చేశారు.

ఆశక్తి కరంగా సాగే ఈ బతుకు నవలలో అనేక పాత్రలు చదువరులకు ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తాయి. కొన్ని పాత్రలు జుగుప్సను కలిగిస్తాయి అటువంటి పాత్రలు జోగినిలు మురగవ్వ, నీలవ్వ జీవితాలు ఆందోళన కలిగిస్తే , జోగినిగా మారిన తులసి కొన్నాళ్లకు పరదేశిని పెళ్ళి చేసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. కాశమ్మ ఎడబాటును తట్టుకోలేని మార్తాండ సాధువుగా మారి చివరకు ఆత్మహత్య చేసుకోవడం లాంటి సంఘటనల గురించి ఆలోచిస్తే హృదయం బరువెక్కుతుంది.

రుక్మణ్ణ తాటిచెట్టు ఎక్కి దొంగిలించి తెచ్చిన కల్లు కుండ మాపురతాయిదేవి అనే గ్రామ దేవత ముందు పెట్టి కల్లు కుండ కు పూజ చేయడం (పుట 52) "దొంగతనం చేసి తెచ్చిన కల్లు తాగితే మజా వస్తుంది. " (పుట 48) రుక్మణ్ణ మాటలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఇంత మంచి "బతుకు" నవలను కన్నడ సాహిత్య లోకానికి అందించిన డా"గీతానాగభూషణ గారికి ధన్యవాదాలు. చక్కని పదాలు, పదబంధాలు, సామెతలను పరిచయం చేస్తూ తెలుగులోనికి అనువాదం చేసిన ఆచార్య కే. ఆశాజ్యోతి గారికి కృతజ్ఞతలు.

– నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్
:జగిత్యాల, 9989142403

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం పాదయాత్ర చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు




**హుజురాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర గర్ల్స్ కన్వినింగ్ కమిటీ కన్వీనర్ %వీ%. పూజ, కె.వి.పి.ఎస్. (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ లు అన్నారు. పాదయాత్ర చేస్తూ బుధవారం రోజున హుజురాబాద్ పట్టణముకు చేరుకున్నారు. అంబేద్కర్ కూడలి వద్ద వీరి పాదయాత్రకు కెవిపిఎస్, సిఐటియు సంఘాలు మద్దతు ఇచ్చారు. అనంతరం అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని , ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇప్పటివరకు చెల్లించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల పాఠశాలలో రెగ్యులర్ టీచర్లు లేరని అదేవిధంగా సొంతభవనాలు లేకపోవడం వల్ల కిరాయి భవనాల వద్ద విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయంగా మారాయి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జాతీయ నూతన విద్యా విధానం వలన పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్న అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించారని లేనియెడల అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వినింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం పూజ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్ లతోపాటు 50 మంది విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## దళిత బంధు అందరికీ ఇవ్వాలని వినతిపత్రం

### - ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య



**హుజురాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
హుజురాబాద్ ఎస్సి మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్ కు బుధవారం అర్హులైన వారికి దళిత బంధు ను ఇవ్వాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ లో దళిత బంధు పథకాన్ని చేపట్టి ఇప్పటివరకు ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు మంజూరు చేయలేదని ఇప్పటివరకు లబ్ధిదారులందరూ మునిసిపల్ కార్యాలయం చుట్టూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు అని అన్నారు. కావున అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా దళిత బంధు మొదటి మరియు రెండవ విడుతలు మంజూరు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు హుజురాబాద్ మండల అధ్యక్షులు రాముల కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు రంగాపూర్ సర్పంచ్ బింగి కరుణాకర్ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి పట్టణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెని దేవేందర్ రావు, ఉపాధ్యక్షులు అంకటి వాసు తిప్పపతిని రాజు సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్ నాంపల్లి సుమన్ పట్టణ ట్రెజరర్ శశిధర్ ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి గడ్డం సమ్మయ్య ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వొద్నాల చంద్రిక, కొలిపాక వెంకటేష్, భాస్కర్ యాదవ్, కొడిమ్యాల పవన్, బాబర్, కుసుమ సమ్మయ్య, సారంగపాణి, నాగరాజు, సువర్ణ, దేవేంద్ర, రమాదేవి, రాజేష్ ఖన్నా, పిట్టల విజయ్, రాజేష్, కుమార్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్ఎల్ఎన్ స్థాయి శిక్షణ ను పరిశీలించి మాట్లాడుతున్న డీఈవో సీహెచ్ వీఎస్ జనార్ధన్‌రావు మరియు ఎంఈఓ కెవి నర్సింహా రెడ్డి తదితరులు

## మూడో రోజుకు చేరిన భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం





**జగిత్యాల ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
స్థానిక వాసవి కళ్యాణ మండపంలో గత సోమవారం ప్రారంభమైన భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం, ఈరోజు మూడో రోజుకు చేరింది. శృంగేరి శారదాపీఠం ఆస్థాన పౌరాణికులు, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనాలు చెబుతుంటే శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరిగిపోయి, కళ్యాణ మండపంలో స్థలం కిక్కిరిసిపోయి డైనింగ్ లో కూడా కూర్చుంటున్నారు. ఉదయం అధికమాసం సందర్భంగా 108 మంది బ్రాహ్మలకు భక్తులు వైనాలు సమర్పించారు. బుధవారం ప్రవచనంలో నరకంలో పడకుండా ఉండే మార్గం, ధ్రువో పాఖ్యానం, వృషభ దేవుని చరిత్ర, నారాయణ కవచం, శ్రీ లక్ష్మీ నరసింహ అవతార ఆవిర్భావ వైభవం, ఘట్టాలను కళ్లకు కట్టారు. భక్తులందరికీ ఉదయం అల్పాహారం ప్యాకెట్స్ సాయంత్రం భోజనం ప్యాకెట్స్ నిర్వాహకులు అందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు, ఓంకార్ నాథ్, నవత దంపతులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు పురోహితులు పాల్గొన్నారు.

## సౌదీలో గుండెపోటుతో రాజోలు గ్రామవాసి సాయిబాబు మృతి

**రాజోలు ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పశ్చిమ గోదావరి జిల్లా రాజోలు గ్రామం వాసి రాజులపూడి సాయిబాబు (భార్య:) తులసి కుమారి ( పోస్ పోర్ట్ నం. 2680223) ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియలో రియాద్ కు ఒక యాదాది క్రితం వెళ్లగా, సౌదీ లో గుండెపోటుతో 25 జూన్ 2023 వ తేదీన రియాద్ లో మరణించాడు. అయితే ఎస్వి 750 ఎయిర్లైన్స్ విమానంలో రాజులపుడి చిరంజీవి %ూ% వర్షిథ్ కుమార్ కొడుకులు ఇద్దరు రియాద్ నుండి



హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు మృతదేహం ను తీసుకువస్తున్నారు. మృతదేహం ను హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి స్వగ్రామ%శీ% రాజోలు కు తీసుకు రావడానికి ఉచిత అంబులెన్స్ కొరకు, కుటుంబ సభ్యులు, టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా ను నిన్న రాత్రి 10:00 గంటలకు కోరారు. డా. షేక్ చాంద్ పాషా స్వయంగా ప్రిన్సిపల్ సెక్రటరీ వారికి లేఖ రాయడం



జరిగింది. స్పందించిన సెక్షన్ ఆఫీసర్ ఇలియాస్ వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి ఫోన్ లో సమాచారం అందించారు. మృతదేహం ను అంబులెన్స్ లో తీసుకురావడానికి సాయిబాబు బంధువు కమన వెంకన్న బాబు వెళ్ళారు. ఉదయం 5 గంటలకు మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మృతి చెందిన సాయిబాబు కు భార్య తో పాటు, తల్లి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 5 లక్షల ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం చేయాలని, టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా (9949321330) డిమాండ్ చేశారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించుకుంటే దళితుల శ్రమదోపిడీ

### - వెట్టిచాకిరిని ప్రోత్సహించడం మానవ హక్కుల ఉల్లంఘనమే
### - పారిశుద్ధ్య కార్మికులకు సీఎఫ్ సౌకర్యం కల్పించాలి
### - అర్హత ఉన్న కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి
### - పారిశుద్ధ్య కార్మికుల దీక్షకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంఘీభావం



**గొల్లపల్లి ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
గొల్లపల్లి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల శిబిరాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. తమ హక్కుల సాధనలో తోడుగా నిలవాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పారిశుద్ధ్య కార్మికులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... పారిశుద్ధ్య కార్మికుల్లో 90శాతం దళితులే ఉన్నారని, వెట్టి చాకిరిని ప్రోత్సహించేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండ సీఎం కేసీఆర్ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండ దళితుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న సీఎం కేసీఆర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉండగా, కార్మికులతో నిత్యం 10 నుండి 12గంటల పనిచేయిస్తున్నారని, కనీస వేతన చట్టం కూడా అమలు చేయడం. లేదన్నారు. పట్టణ మున్సిపాలిటీ కార్మికులకు ఇచ్చే రూ.15,600 వేతనం గ్రామస్థాయి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఎక్కువ మంది కార్మికులతో పనిచేయిస్తూ, సగం మందికే వేతనాలు చెల్లిస్తున్నారని వాపోయారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే రూ.8,500 వేతనం మరొకరికి పంచుతున్నారని, అదనంగా పనిచేసిన వారికి గుర్తింపు లేదని, దేశంలో వేతనాలు పంచుకునే కార్మికులు ఎక్కడా ఉండరన్నారు. పారిశుద్ధ్య కార్మికులను మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ గా మార్చి, అన్ని పనులు చేయిస్తున్నారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన సీఎం కేసీఆర్ చట్టాన్ని అతిక్రమిస్తూ లైసెన్స్ లేని వారితో ట్రాక్టర్ నడిపిస్తున్నారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం పనితీరును ఎండగడుతానని, కనీస వేతనం చెల్లించేలా, సమాన పనికి వేతనం చెల్లించేలా, పనిచేసే ప్రతి ఒక్కరిని పారిశుద్ధ్య కార్మికులు గుర్తించాలని శాసన మండలిలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ఒక్కడే ఉద్యమిస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారం కాలేదని, సకల జనులు ఉద్యమించారని, తెలంగాణ ఉద్యమంలో పారిశుద్ధ్య కార్మికులు భాగస్వాములయ్యారని, తెలంగాణ ఫలాలు పొందే హక్కు పారిశుద్ధ్య కార్మికులకు ఉందన్నారు. ప్రావిడెంట్ ఫండ్ కార్మికుల హక్కు, అర్హతకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆసరా పెన్షన్ సదుపాయం కల్పించాలి. ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం వర్తింపజేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన పారిశుద్ధ్య కార్మికులకు ఆసరా పెన్షన్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దళితుల శ్రమ దోపిడి చేస్తూ, మానవ హక్కుల ఉల్లంఘన పాల్పడుతున్న సీఎం కేసీఆర్ పనితీరును మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్మికుల హక్కుల సాధనలో అండగా నిలుస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవెళ్ళ సత్యనారాయణ, చిర్ర గంగాధర్, సరుసని తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ హరికిరన్, గొల్లపెల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్, చేవులమద్ది గంగాధర్, చిర్ర దిలీప్, ఆవుల ప్రవీణ్, ముల్కల శ్రీను, పంచాయతీ ఉద్యోగ కార్మిక మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య, కారోబార్ సాతల్ల మహేష్, కరోబార్ రాజ్ నాయక్, మరంపెల్లి సంజీవ్, తడగొండ సురేష్ ఎలక్ట్రీషియన్, డ్రైవర్ ముప్పిడి తిరుపతి, గాధం అశోక్, పంప్ ఆపరేటర్ పెద్దురి మల్లేశం, రాజయ్య, సాపయి సిబ్బంది సాయి , లక్ష్మి, పోషవ్వ, రాయలింగు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన రజక సంఘం నాయకులు



**జమ్మికుంట ఆగస్ట్ 03 (ప్రజామంటలు)**
జమ్మికుంట పట్టణ మున్సిపల్ చైర్మన్ తక్కళపల్లి రాజేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో బుధవారం కృష్ణ కాలనీ 27వ వార్డ్ కి చెందిన జమ్మికుంట పట్టణ రజక సంఘం కార్యదర్శి ముప్పు రాయబోస్ ని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ శాసనమండలి సభ్యులు %ూ% హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారు ఈ సందర్భంగా ముప్పు రాయబోస్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గాజుల భాస్కర్ బిఆర్ఎస్ పార్టీ వార్డ్ ప్రెసిడెంట్ గజంగి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుండ్ల రమేష్, సీనియర్ నాయకులు మైస మహేందర్, మహిళా ప్రెసిడెంట్ నల్ల కోమల, మోరే జాన్, బొట్టుపల్లి ఆత్మ రావు , సుదర్శన్, హరిహసన్, రమేష్, ప్రవీణ్, పాషా, కపిల్, దిలీప్, దేవరాజ్, కుమార్, మధుకర్, ఓం ప్రకాష్, ప్రకాష్, కీర్తన్, భవీన్, మధుకర్, వార్డ్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఛలో కోరుట్ల... పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కి పిలుపు



**హుజూరాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద పద్మశాలీల రాజాధికార సాధన కోసం చలో కోరుట్ల రాజకీయ యుద్ధభేరి పోస్టర్లను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా సమన్వయకర్త అడిచర్ల శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13వ తేదీన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కోరుట్లలో నిర్వహించ తలపెట్టిన రాజ్యాధి సాధన కోసం పద్మశాలీయ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయలని అన్నారు. ఈ సభకు పద్మశాలీలు భారీగా తరలివచ్చి మన పద్మశాలి ఐక్యతను చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల కన్వీనర్ సంగెం సత్యనారాయణ, బండారి సదానందం, పోరండ్ల రమేష్, చిలుకమారి రాజమౌళి, దాసి సదానందం, సంగెం శ్రీనివాస్, సంగెం శ్రీధర్, కుడికాల సాయి, చిలుకమారి విహాన్, వంగ గణేష్, హుజురాబాద్ టౌన్ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో ఎఫ్ఎల్ఎన్ స్థాయి శిక్షణ పొందాలి డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్ధన్‌రావు



**హుజూరాబాద్ ఆగస్ట్ 02 (ప్రజామంటలు)**
తెలుగు బాషా మౌళిక సామర్థ్యాల సాధనకై 1-5 తరగతులు బోధించే మండలంలోని 35 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని 38 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు రెండు రోజుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణను అంకిత బావంతో నేర్చుకొని విద్యార్థులు తిరిగి చక్కగా భోధించాలని డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్దన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు బుధవారం నుండి 8వ తారీకు వరకు మూడు సబ్జెక్టులపై హుజురాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిని కోర్స్? డైరెక్టర్ పూరుగొండ సత్యప్రసాద్ ప్రారంభించగా ముఖ్య అతిధిగా హాజరైన డీఈవో సీహెచ్‌వీఎస్ జనార్దన్‌రావు, స్టేట్ అబ్జర్వర్ గాజుల రవీందర్, అకాడమిక్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, ఎంఈవో కేతిరి వెంకట నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ.... మౌళిక భాషా గణిత సాధన (ఎఫ్ఎల్ఎన్-ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసీ) అనేది గత విద్యా సంవత్సరం ప్రారంభించబడి పిల్లల్లో ప్రగతి పెంచడంలో సఫలీకృతమైందన్నారు. ఇంకా పూర్తి స్థాయిలో పెంచడానికి ప్రతీ ఉపాధ్యాయుడు తీసుకుంటున్న శిక్షణలో మెలకువలు నేర్చుకొని క్షేత్ర స్థాయిలో అమలాయ్యేలా చూడాలన్నారు. ఈ నెల 2, 3వ తేదీలలో తెలుగు, 4, 5వ తేదీలలో గణితం, 7, 8వ తేదీలలో ఆంగ్లంపై రెండు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్? హెచ్ఎంలు సోగాల అంజయ్య, సానే అనురాధ, రిసోర్స్? పర్సన్స్?గా రావుల రమేష్, గాజుల ఆంజనేయులు, పత్తేం శ్రీనివాస్లు శిక్షణ ఇవ్వగా, సీఆర్పి లు రంగు దామోదరా చారి, తాళ్లపెల్లి అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక కోతలు



పెద్దపల్లి : వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాలో నెల రోజులుగా కోతలు విధిస్తున్నారు. దీంతో రైతులు కరెంట్ మోటార్ల వద్దనే కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు కరెంట్ వస్తుందో.. ఎప్పుడు కరెంట్ పోతున్నదో తెలియకుండా పోతున్నది. కోతలు విధించిన ఇస్తున్న ఆ కరెంట్‌ను కూడా ఒక షెడ్యూల్ ప్రకారం ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలరోజుల నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అప్పుడే పంటలు ఎండిపోవడం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 72,579 వ్యవసాయ బావులు, బోర్ బావులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. వీటి కింద 1,00,831 ఎకరాల భూములు సాగవుతున్నాయి. ఇందులో 85 శాతానికి పైగా రైతులు వరి పంటనే సాగు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి, గృహ, పరిశ్రమలకు 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నది. అప్పుడప్పుడు మాత్రమే కోతలు విధిస్తున్నది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు నీటి వనరులు పెరిగాయి. దీంతో వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల విద్యుత్ సరఫరాను అనధికారికంగా 12 గంటలకు కుదించింది. గడిచిన వానాకాలం సీజన్‌లో మధ్యమధ్యలో వ్యవసాయానికి 12 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసింది. ఇలా డిసెంబరు నెలాఖరు వరకు విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, జనవరి నెల నుంచి పొద్దంతా, రాత్రంతా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్నారు. కరెంట్ సరఫరా ఎప్పుడు చేస్తున్నారో, ఎప్పుడు నిలిపివేస్తున్నారో తెలియని అయోమయస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరంగల్‌లోగల ఎన్‌పీడీసీఎల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుంచి వచ్చే మెస్సేజ్‌లను బట్టి కరెంట్ సరఫరా చేస్తున్నారు. గతంలో విద్యుత్ కోతలు విధించినప్పటికీ, సరఫరాకు సంబంధించి సబ్‌స్టేషన్ల వారీగా నిర్దిష్టమైన వేళలతో ఒక షెడ్యూల్‌ను రూపొందించారు. దాని గురించి ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేశారు. కరెంట్ వచ్చే సమయానికి అరగంట ముందు రైతులు పొలాల వద్దకు చేరుకుని మోటార్లు ఆన్ చేసుకునే వాళ్లు. కానీ ఇప్పుడు ఎప్పుడు కరెంట్ వస్తున్నదో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. రాత్రివేళల్లో పొలాల వద్దకు వెళ్లి కరెంట్ పెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విషపు పురుగులు ఎక్కడ కాటేస్తాయోనని భయపడుతున్నారు. అనధికారిక కోతల వల్ల ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మాత్రం మార్చిలో పెద్దఎత్తున వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నది. ఇంతకు ముందు 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసినప్పుడు కరెంట్ మోటార్లకు బిగించిన ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించిన రైతులు అవసరం ఉన్నప్పుడు మాత్రమే కరెంట్ పెట్టి పొలాలకు నీళ్లు కట్టారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయింది. ఒక విధానం అంటూ లేకుండా కరెంట్ సరఫరా చేస్తుండడంతో కొందరు రైతులు మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను బిగిస్తున్నారు. త్రీఫేజ్ కరెంట్ సరఫరా వేళల గురించి రైతులకు సమాధానాలు చెప్పలేక ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది రైతులకు సమాధానాలు చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. లేనట్లయితే రోడ్డెక్కి ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# నాడు-నేడు అక్రమాలపై విచారణ



బత్తలపల్లి, : మండలంలోని వేల్పుమడుగు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనుల్లో అక్రమాలపై అధికారులువిచారణ చేపట్టారు. పాఠశాల కమిటీ ఖాతా నుంచి ఏకంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు డ్రా చేసినట్లు తేలింది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. దీంతో ఏఈ రమణయ్య, ఎంఈఓ చాముండేశ్వరి, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి నిఖిత పాఠశాల వద్దకు చేరుకున్నారు. నిధుల డ్రాకు సంబంధించి చెక్కులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్ఫ్ పేరుతో రూ.1.48 లక్షలు, సీఆర్పీ గోవిందరెడ్డి పేరుమీద రూ.20 వేలు డ్రా చేసినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. పనులు చేసిన వారి పేరుమీద, సామగ్రి కొనుగోలు చేసిన వారి పేరుమీద మాత్రమే చెక్కులు ఇవ్వాల్సి ఉంది. అలాకాకుండా సెల్ఫ్, సీఆర్పీ పేరుతో నిధులు డ్రా చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు విచారణ కమిటీ తెలిపింది. నాడు-నేడు పనుల్లో అక్రమ వ్యవహారం బయటపడుతుందని ప్రధానోపాధ్యాయుడు దశమోహన రెడ్డి అప్రమత్తమయ్యారు. నిర్మాణ సామగ్రి తోలించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీంతో పాఠశాల వద్దకు రూ.లక్షకుపైగా విలువచేసే కడ్డీలను చేర్చినట్లు పాఠశాల వర్గాల ద్వారా తెలిసింది. కంకర, రాళ్లు, ఇటుకలతో నిధులు డ్రా చేశారు. అప్పటికప్పుడు వాటిని తోలించడం సాధ్యాం కాలేదని తెలుస్తోంది. దీంతో ఆ మొత్తం నిధులకు సమాన విలువతో మొత్తం కడ్డీలను తోలించారని సమాచారం. ఒక సామగ్రి సంబంధించి నగదు డ్రాచేసి, మరొకటి తోలి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# మూడేళ్లుగా మాటలే



అనంతపురం :జిల్లా సర్వజన ఆస్పత్రిలో ప్రసవాలు అధికంగా జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి రోజుకు 20 మందికి పైగా గర్భిణులు ప్రసవం కోసం వస్తుంటారు. సిజేరియన చేయించుకున్నవారు వారం పాటు ఉండాల్సి వస్తుంది. సాధారణ ప్రసవం జరిగినా బాలింతలు రెండుమూడు రోజులు ఉండాల్సి వస్తుంది. కానీ వీరికి సరిపడా పడకలు లేవు. అందుకే రెండు మంచాలను దగ్గరకు జరిపి.. ముగ్గురు బాలింతలకు కేటాయిస్తున్నారు. రద్దీ మరింత ఎక్కువ ఉన్నప్పుడు ఒక్కో మంచంపై ఇద్దరు బాలింతలు ఉంటున్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మాతాశిశు సంరక్షణ విభాగాన్ని (ఎంసీహెచ బ్లాక్) నిర్మించాలని నిర్ణయించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రతిపాదన ఉంది. టీడీపీ హయాంలో ఎంసీహెచ బ్లాక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎంసీహెచతోపాటు ఇతర విభాగాల బ్లాక్‌ల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేశారు. జలవనరుల శాఖ, ఆర్ అండ్ బీ కార్యాలయాలను ఖాళీ చేయించి, 8.3 ఎకరాల్లో ఎంసీహెచ, సర్జికల్ బ్లాక్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జలవనరుల శాఖ కార్యాలయాన్ని ఆగమేఘాలపై ఖాళీ చేయించారు. అక్కడ ఏడాది క్రితం సర్జికల్ బ్లాక్ పనులు మొదలుపెట్టారు. కానీ ఇప్పటికీ గుంతలకే పరిమితమైంది. మరోవైపు ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని ఖాళీ చేయించడం లేదు. దీని గురించి ఎవరూ నోరుమెదపడం లేదు. అక్కడే ఎంసీహెచ బ్లాక్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. 'ఆర్ అండ్ బీ కార్యాలయాన్నే ఖాళీ చేయించలేదు.. ఇక పనులు మొదలు పెట్టేది ఎప్పుడు..?' అని జిల్లా ప్రజలు నిట్టూరుస్తున్నారు. తల్లీబిడ్డల కష్టాలు కొనసాగక తప్పదని అర్థమౌతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులలో చిత్తశుద్ధి లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని విమర్శలు వస్తున్నాయి.

# సాగునీటికి తంటాలు

విడపనకల్లు:జూనలో మిరపను సాగు చేసిన రైతులు పెట్టుబడుల కోసం రూ.లక్షలు అప్పు చేశారు. అధిక వర్షాల కారణంగా నల్లి తామర ఆశించింది. దీంతో వేల ఎకరాల్లో పంటను వదిలేశారు. మరి కొందరు పట్టువదలని విక్రమార్కుల్లా మందులు పిచికారీ చేస్తూ చివరి దశకు పంటను తెచ్చారు. ఇప్పటికే ఎకరాకు రూ.2.50 లక్షలు పెట్టుబడి పెట్టి పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోయారు. డిసెంబరు చివరి వారంలో పైరు సిగలో కాపు మొదలైంది. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతున్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలని రైతులు విన్నవిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతులు అమరావతికి వెళ్లి ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చి వచ్చారు. మిరప పంటను 5 ఎకరాల్లో సాగు చేశాను. ఇందులో రెండు ఎకరాలు కౌలుకు, మూడు ఎకరాలు సొంత పొలం. నల్లి తామర సోకి మూడు ఎకరాల్లో పంట ఎండి పోయింది. ఉన్న రెండు ఎకరాల పంటను కాపాడుకోవాలంటే కనీసం మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలి. లేక పోతే పూర్తిగా నష్టపోతాం. నాలుగు ఎకరాల్లో మిరప సాగు చేసి, నల్లి తామర దెబ్బకు నష్టపోయాను. దీంతో రైతులకు ఆశలు చిగురించాయి. జనవరిలో కాయలు ఊరి.. రంగు మారుతున్నాయి. ఈ పరిస్థితిలో మిరప పంటకు నీరు చాలా అవసరం. మరో ఒకటిన్నర నెల జీబీసీకి సాగు నీరు వస్తే దిగుబడి చేతికి వస్తుంది. రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. అందుకే మార్చి 15 వరకూ సాగు నీరు ఇవ్వాలనిఆశ వదులుకోలేక వివిధ ప్రాంతాల నుంచి పురుగు మందులను తెచ్చి పంటలను కాపాడు కుంటూ వచ్చాను. ఇప్పటికి ఎకరాకు రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాను. ఉన్న కాయలు రంగు మారి దిగుబడి రావాలంటే ప్రభుత్వం కనికరించాలి. మార్చి 15 వరకూ సాగు నీరు ఇచ్చి ఆదుకోవాలి. లేదంటే అప్పుల్లో మునిగిపోతాం. రాష్ట్రానికి వచ్చే సాగు నీటి కోటా పూర్తి అయ్యింది. తుంగభద్ర వద్దే సాగు నీటిని తగ్గించి బంద్ చేశారు. ఫిబ్రవరి వరకు సాగు నీరు ఇవ్వలేము. ఉన్న నీటినే వాడుకోవాలి. అధికారులు పైనుంచి నీటిని అదనంగా తీసుకువస్తే ఫిబ్రవరి 20 వరకూ సాగు నీరు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వారానికి సరిపడే విధంగా 200 క్యూసెక్కులు నీటిని ఇస్తున్నాము.



# కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల కష్టాలు తీరేనా?

కాగజ్‌నగర్,:కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లింపుల విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఎస్పీఎం నుంచి రావాల్సి ఆస్తిపన్ను సమస్య ఒక కొలిక్కి వచ్చింది. 2014లో మిల్లు మూతబడిన తర్వాత ఎస్పీఎం ఆస్తిపన్ను కట్టలేదు. 2018లో ఎస్పీఎం మిల్లును జేకే యాజమాన్యం టేకోవర్ చేసుకొని పునరుద్దరణ చేసింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు తమకు ఆస్తిపన్ను రూ.7కోట్ల మేర రావాల్సి ఉందని నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా జేకే యాజమాన్యం తాము మిల్లును నూతనంగా పునరుద్దరించామని, పాత బకాయిల కట్టలేమని హైకోర్టును ఆశ్రయించింది. ఇందులో కొంతమేర చెల్లించాలని కోర్టు సూచించటంతో పలు దఫాలుగా చెల్లిస్తామంది. ప్రతిఏటా రూ.87లక్షలు చెల్లించాలని కోర్టు పేర్కొంది. జేకే యాజమాన్యం తమ పరిధిలోకి వచ్చే క్వార్టర్లు, ఇతరత్రా వాటిపై కూడా ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారని జాయింట్ సర్వే చేయాలని నాలుగు నెలల క్రితం కలెక్టర్, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలను అందజేసింది. దీంతో గత నాలుగు నెలల నుంచి ఎస్పీఎం పరిధిలోకి వచ్చిన క్వార్టర్లు, ఖాళీ స్థలాలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త ఆస్తిపన్ను బిల్లును రివైజ్ చేశారు. దీంతో ఏటా రూ.56 లక్షలు, పాత బకాయిలు రూ.2.53 కోట్లు చెల్లించాలని మున్సిపాలిటీ వారు పేర్కొన్నారు. ఈ మేరకు మిల్లుకు తాజా లెక్కలతో కూడిన నోటీసులను అందజేశారు. ఈ లెక్క ప్రకారం ఎస్పీఎం యాజమా న్యం ఆస్తి పన్ను చెల్లిస్తే కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీరే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మొత్తం కాంట్రాక్టు కార్మికులు 141మంది పని చేస్తుండగా వీరికి నెల వారీగా




ఒక్కొక్కరికి రూ.12,000 జీతాలు ఇస్తున్నారు. ఇందులో ఈఎస్ఐ, పీఎఫ్ కోత రూ.1200 కట్ చేస్తున్నారు. కానీ జీతాల్లో కోత విధించిన డబ్బులు గత ఐదేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ కార్పొరేషన్‌లకు అధికారులు చెల్లించటం లేదు. అధికారిక లెక్కల ప్రకారం ఈ బకాయిలు రూ.90 లక్షల మేర ఉన్నాయి. ఈ బకాయిలు చెల్లిస్తేనే ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అత్యవసరముంటే హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. పెండింగ్ బకాయిల విషయంలో ఉన్నతాధికారులకు పూర్తి స్థాయి నివేదికలను పంపించాం. ఎస్పీఎం ఆస్తి పన్ను సమస్య కూడా కొలిక్కి వచ్చింది. త్వరలోనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

# అమ్మఒడిలోకి నగదు రాదేం..?



భువనగిరి : భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్‌కు చెందిన రజితకు జిల్లా కేంద్రాసుపత్రిలో ఆరు నెలల క్రితం ప్రసవమైంది. కేసీఆర్ కిట్‌ను అందజేశారు. నగదు ప్రోత్సాహకం కోసం వివరాలు అందజేసినా ఇప్పటి వరకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి అయిన బాలింతలకు ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా కేసీఆర్ కిట్, నగదును అందిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకొని అక్కడే ప్రసవిస్తే మగబిడ్డకు రూ 12 వేలు, ఆడబిడ్డకు రూ. 13 వేల నగదు అందిస్తున్నారు. జిల్లాలో 2021లో 1776 మందికి బ్యాంకుతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర కారణాలతో నగదు అందలేదు. 2022 సంవత్సరంలో కిట్లు అంది అన్ని ధ్రువపత్రాలు అందజేసినా 10,999 మంది నగదు విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు విడతల్లో ప్రభుత్వం ఆర్థిక సాయం గర్భిణులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గర్భం దాల్చినవారు సంబంధిత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల వద్ద రిజిస్టర్ చేసుకుని అయిదు నెలల లోపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేసుకోవాలి. గర్భిణులకు మొదటి విడుతగా రూ.3 వేలు ఖాతాలో జమవుతాయి. ఇలా నాలుగు విడుతలుగా ప్రసూతి అయ్యే వరకు మొత్తం నగదు ప్రోత్సాహకం అందజేస్తారు. రెండు కాన్పు లకు మాత్రమే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కిట్, నగదు ప్రోత్సాహకం అందజేస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గతంలో పోల్చితే పెరిగాయి.

# నాణ్యత.. మూణ్ణాళ్ల ముచ్చట

సూళ్లూరుపేట :పర్యాటక రంగానికి నూతన శోభ తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులు కుమ్మరిస్తున్నాయి. ఈ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు ప్రారంభానికి ముందే మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితి పులికాట్ పక్షుల అభయారణ్యం అటకానితిప్పలో నెలకొంది. 2016లో కేంద్రం పులికాట్, నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం, వేనాడు, ఇరకం, ఉబ్బలమడుగు(వరదయ్యపాళెం) ప్రాంతాలను కలిపి కోస్టల్ టూరిజం సర్క్యూట్ కిందకు తీసుకొచ్చింది. అప్పట్లో ఈ ప్రాంతాల అభివృద్ధికి స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.21 కోట్ల మేర నిధులు కేటాయించారు. వివిధ పనులకు సంబంధించి టెండర్లు చేపట్టారు. ఇందులో పులికాట్ పరిధిలోని అటకానితిప్ప వద్ద ఉన్న పర్యావరణ విజ్ఞానకేంద్రంలో హోటల్, బోటు షికారుకు గుంత, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటవస్తువులు, బల్లలు, చిన్న చిన్న గుడిసెలు(పగోడ) నిర్మించేలా డిజైన్లు చేశారు. ఈ పనులను రూ.93 లక్షలతో చేపట్టారు. పనులు పూర్తయినట్లు దస్త్రాలు చెబుతున్నాయి. ఇవి ప్రారంభం కాక మునుపే కూలిపోతున్నాయి. అటకానితిప్ప పర్యావరణ విజ్ఞాన కేంద్రంలో నిర్మించిన హోటల్ ఇంకా వినియోగంలోకి రాలేదు. కానీ అందులోని పైకప్పు సీలింగ్ కొన్నిచోట్ల ఊడిపోయి కిందపడ్డాయి. అలాగే పర్యాటకులు కూర్చొని కొద్దిసేపు సేద తీరేందుకు, ఏమైనా అల్పహారం



తినేందుకు వీలుగా చిన్న చిన్న గుడిసెలు(పగోడ) ఏర్పాటు చేశారు. వీటిల్లో కొన్నింటికి అపుడే పై కప్పు రంధ్రాలు పడ్డాయి. వర్షపు నీరంతా లోనికి వస్తుంది. ఇక్కడే ఉండే చిన్నపాటి చెరువు(నీటి గుంత)లో పర్యాటకుల కోసం బోటు షికారు ఏర్పాటు చేయాలని తలచారు. ఆ మేరకు దానిని ఆధునికీకరించారు. చుట్టూ రివిట్‌మెంట్ నిర్మించారు. అయితే ఈ రివిట్‌మెంటు నిబంధనల మేరకు చేయలేదు. దాంతో రాళ్లు ఊడి గుంతలో పడుతున్నాయి. కొన్నిచోట్ల గుంతలోనే పెద్ద రాళ్లను వదిలిపెట్టారు. ఇలాంటి కారణాలతో ఇది నేటికీ వినియోగం లోకి రాలేదు. ఇంకా స్వాధీనం చేసుకోలేదు: పులికాట్‌లోని అటకానితిప్పలో పర్యాటకుల కోసం వివిధ అభివృద్ధి పనులను పర్యాటకశాఖ ఆధ్వర్యాన చేపట్టారు. ఇందులో పలు నిర్మాణాలు నాణ్యతగా లేవు. కొన్ని అప్పుడే పాడవుతున్నాయి. వీటిని మేము ఇంకా స్వాధీనం చేసుకోలేదు. దీనిపై మా ఉన్నతాధికారులకు సైతం తెలియజేశాం.

# భోజనం పెట్టాలంటే అప్పు చేయాల్సిందే.!



అనంత :మెస్ బిల్లులు రాక వసతి గృహాల సంక్షేమ అధికారుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అనే పరిస్థితి ఏర్పడింది. ఏకంగా నెలల తరబడి బిల్లులు రాక పడరాని పాట్లు పడాల్సివస్తోంది. ఇతర శాఖల్లోని వసతిగృహాలకు కొంత వరకు బిల్లులు వస్తున్నా గిరిజన సంక్షేమ వార్డెన్ల పరిస్థితి దారుణంగా మారింది. ఓ అధికారి నిర్లక్ష్యం.. వారి పాలిట శాపంగా మారింది. ఏడు నెలలుగా ఇదే తీరు నెలకొంది. జిల్లాల విభజన సందర్భంగా చేసిన తప్పిదం ఇప్పటి దాకా వెంటాడుతూనే ఉంది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని గిరిజన సంక్షేమ వసతిగృహాలకు బడ్జెట్ లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇంతకుముందు గిరిజన సంక్షేమ వసతిగృహాలకు పెనుకొండ సహాయ సంక్షేమ అధికారి పరిధి ద్వారా బిల్లులు మంజూరు అయ్యేవి. జిల్లా విభజన తరువాత అక్కడి సహాయ సంక్షేమ శాఖ కార్యాలయం పుట్టపర్తికి మారింది. మరో ప్రాంతంలో డీడీఓ (డ్రాయింగ్ డిస్బర్సింగ్ ఆఫీసర్ )కోడ్ వస్తుందని అక్కడ ఉన్న అధికారి థంబ్ లేకుండా నిష్క్రమించారు. బడ్జెట్‌ను సైతం సరెండరు చేయడంతో విద్యార్థులకు అందాల్సిన నిధులు వెనక్కిపోయాయి. ఏకంగా రూ.81 లక్షలు రాలేదు. దీంతో ఉమ్మడి జిల్లా పరిధిలోని 20 గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. వాటి పరిధిలో 3వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఇటీవలే అరకొరగా మూడు, నాలుగు విడతల్లో నిధులు వచ్చాయి. ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు బిల్లులు రావాల్సి ఉంది. వార్డెన్లు అప్పులు చేసి తిప్పలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో మెనూ ప్రకారం భోజనం పెట్టలేకపోతున్నారు. బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. కొన్ని ప్రాంతాలకు బడ్జెట్ తక్కువగా విడుదల చేస్తున్నారు. శ్రీసత్యసాయి, గుత్తి డివిజన్లను కొత్తగా ఏర్పాటు చేసి డీడీఓ కోడ్ రాకపోవడంతో బిల్లులు రావడం లేదు. అనంతపురం డివిజన్ పరిధిలో కళాశాల వసతి గృహాలకు నాలుగు నెలలుగా మెస్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లుకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రీమెట్రిక్ వసతిగృహాలకు రెండు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

# బల్దియాకు నాసిరకం చీపుర్లు సరఫరా

ఆదిలాబాద్ : బల్దియా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ పట్టణంలో వీధులు, రహదారులను ఊడ్చేందుకు కొనుగోలు చేసిన చీపుర్ల నాసిరకంగా ఉన్నాయి. బల్దియా అధికారులు చీపుర్ల కొనుగోలుకు రూ.5 లక్షలతో టెండరు పిలిచారు. వరంగల్‌కు చెందిన గుత్తేదారు టెండరు దక్కించుకుని నాసిరకంగా ఉన్న 15 వేల చీపుర్లను సరఫరా చేశారు. వాటిని వినియోగిస్తే త్వరగానే చెడిపోయేలా ఉండటంతో గమనించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్ కమిషనర్ ఎ.శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశంతో వాటిని వెనక్కి పంపించాలని నిర్ణయించారు. గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడగా వాటి స్థానంలో మన్నికైన చీపుర్లను పంపిస్తామని చెప్పారు. దీంతో గురువారం వాటిని లారీలో వెనక్కి పంపారు.

# కాలేయాన్ని కాపాడుకుందాం..

పండగ సంబరాల కని పల్లెటూర్లు వెళుతూ వెళుతూ నగర ప్రజలు ఒమిక్రాన్ వైరస్‌ను తీసుకువెళ్ళారు. పల్లె నుంచి పండగ ఆనందాలు అనుభవించి జ్ఞాపకాలు మోసుకొచ్చుకుంటూ, వాళ్ళకు వైరస్‌ను వదిలి వచ్చారు. పండుగ సంబరాలు మొదలైన ఈవారం రోజుల్లో వైరస్ బాధితులు జిల్లాల్లో ఎక్కువయ్యారు. ప్రతి ఇంటా తుమ్ములు, దగ్గులు, జ్వరాలే రాజ్యమేలుతున్నాయి. అది వైరస్సో, ఒమిక్రాన్ వైరస్సో అర్థం కాక ప్రజలం ఆర్‌టిపిసిఆర్ టెస్టుల వెంట పరిగెడుతున్నారు. కరోనా అని తేలినా స్వల్ప లక్షణాలుంటే హౌమ్ ఐసోలేషన్‌లోనే ఉండి జాగ్రత్తలు పాటించాలి. రెండు మూడు రోజుల్లో తగ్గకుండా శ్వాస పీల్చుకోవడం కష్టం అవుతున్నపుడు లేదా ఆక్సిజన్ శాతం తగ్గుతున్నపుడు వెంటనే హాస్పిటల్‌కు వెళ్ళాలి. పల్స్ ఆక్సీమీటర్‌తో ఆక్జిన్ శాతాన్ని పరీక్షించుకోవాలి. 92-96కు మధ్య రక్తంలో ఆక్సిజన్ శాతం ఉన్నట్లైతే వైద్యులను సంప్రదించాలి. నిమిషానికి 24 సార్ల కంటే ఎక్కువ శ్వాస పీల్చుకుంటున్నట్లైతే వ్యాధిలో సమస్య ఉన్నట్టే. వ్యాధి తీవ్రంగా ఉంటే స్టీరాయిడ్స్ ఇవ్వడం, రెమిడిసీవర్ ఇంజక్షన్లు ఇవ్వడం, ఆక్సిజన్ అందించడం జరుగుతుంది. అక్కడి వరకు తెచ్చుకోకుండా జాగ్రత్తలు పాటిద్దాం... క్షేమంగా ఉందాం! నేను ఈ వారం కాలేయాన్ని అంశంగా తీసుకొని బొమ్మలు తయారు చేశాను. మీకందరికీ కాలేయం గురించిన వివరాలు తెలియజేయాల నుకున్నాను. మానవ శరీర అవయవాలలో కాలేయం ఎంత ప్రధానమైనదో తెలుసా మనందరం ప్రాణప్రదం. అతి ముఖ్యం అని భావించే హృదయం కన్నా ప్రధానం. అత్యంత ప్రాధాన్యం గలిగిన కాలేయం గురించిన వివరాలు తెలుసుకుందాం. ఈ మధ్య కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రమాద తీవ్రతను తగ్గిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల లోనూ వైద్యులు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు జరపడం ఎంతో ఆనందదాయకమైన విషయం. మానవులలో కాలేయం దయాఫ్రం కిందుగా కుడివైపు ఎగువ పొత్తి కడుపు భాగంలో ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థలో ఒక అనుబంధ అవయం జీర్ణక్రియకు, పెరుగుదలకు కావల్సిన జీవరసాయనాల సంశ్లేషణ వంటి అనేక ముఖ్యమైన పనులను చేస్తుంది. గ్లైకోజన్ నిల్వల నియంత్రణ, హార్మోన్ల ఉత్పత్తిని చేస్తుంది. శరీరంలో హెపాటిక్, ఆర్టరీ, హెపాటిక్ వీన్, హెపాటిక్ పోర్టర్ వీన్ ఉంటాయి. కాలేయం ద్వారా ఉత్పత్తి చేయబడిన పిత్తరసం చిన్నపేగుల్లోకి పంపబడుతుంది. ఇది జీర్ణక్రియకు సహకరిస్తుంది. అత్యంత ప్రధానమైన కాలేయాన్ని నేను చిక్కుడు గింజలతో తయారు చేశాను కుక్కల ఆహారమైన 'పెడిగ్రీ'తో గతంలో ఎన్నో బొమ్మలు చేశాను. ఈరోజు కాలేయాన్ని తయారు చేశాను. ఈ విధంగా రకరకాల బొమ్మలు చేసి కాలేయం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అనుకున్నాను. ఇంతకు ముందు శరీర అంగాల పొడుపు కథల్లో భాగంగా కాలేయం గురించి కూడా పొడుపు కథలు రాసి ప్రచురించాను. కాలేయం గురించి అనేక కవితలు రాశాను. 'మిఠాయిపొట్లం' అనే పొడుపు కథల పుస్తకంలో మానవ దేహంలోని అవయవాల పొడుపుకథలు రాశాను. కాలేయం చెడిపోతే వచ్చే సమస్యలను ముగ్గులుగా వేసి వాటికి మెడికల్ రంగోలి అని పేరు పెట్టాను. కాలేయంలోని రక్తనాళాలలో పెద్ద మొత్తంలో రక్తం నిల్వ చేయబడుతుంది. శరీరంలో అధిక రక్త పరిమాణాలు ఉన్న సమయాలలో విలువైన ప్రముఖమైన రక్త రిజర్వాయర్‌గా పని చేస్తుంది. అదే విధంగా శరీరంలో రక్త పరిమాణం నిల్వలు తగ్గిన సమయంలో అదనపు రక్తాన్ని సరఫరా చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటుంది. శరీరానికి కావలసిన శోషరసంలో సగభాగం కాలేయంలోనే తయారవుతుంది. కాలేయం గ్లూకోరోనిడేషన్ ద్వారా 'బిల్‌రూబిన్'ను విచ్ఛిన్నం చేస్తుంది. ఇన్సులిన్ మరియు ఇతర హార్మోన్ల విచ్ఛినాన్ని కాలేయమే చేస్తుంది. శరీరంలోని లైపో ప్రోటీన్లలో ఎక్కువ భాగం సంశ్లేషణ చెందుతాయి. కొవ్వులను కరిగించటానికి కావల్సిన బైల్ జ్యూస్‌ను కాలేయం ఉత్పత్తి చేస్తుంది. మా పొలంలో వేసిన వరి పంటలో కొన్ని వరి కంకుల్ని తెచ్చి పిచ్చుకల కోసం గుమ్మానికి కట్టాను. అలాగే కొన్ని వడ్లను కూడా తెచ్చి ఇంటిలో పెట్టుకున్నాను. నేను పండించిన గింజలు ధాన్యాలను నా బొమ్మల్లో ఉప యోగించుకోవాలని నా కోరిక. అలా ఇంట్లో ఉన్న చెట్లే కాకుండా పొలంలో ఉన్న చెట్లు కూడా నా బొమ్మల కోసం తమ జీవితాలను ధారపోస్తున్నాయి. ఈరోజు 'ఆహార ధాన్యాల గిడ్డంగి' అని పిలవబడే కాలేయాన్ని ఆహార ధాన్యాలతో తయారు చేస్తున్నాను.

# కవ్విస్తున్న ఉత్తర కొరియా



**తూర్పు సముద్రంలో రెండు క్షిపణుల ప్రయోగం**

**ఈ నెలలో ఆరో ప్రయోగమన్న దక్షిణ కొరియా మిలటరీ**

సియోల్: ఆయుధ పరీక్షలను ఉత్తర కొరియా ఆపట్లేదు. వరుస పెట్టి ప్రయోగాలు చేస్తూ పక్క దేశాలను భయపెడుతోంది. ఉద్రిక్తతలను పెంచేలా గురువారం మరోసారి రెండు బాలిస్టిక్ మిస్సైళ్లను సముద్రంలోకి ప్రయోగించింది. దీంతో ఈ నెలలో ఆ దేశం చేపట్టిన ప్రయోగాల సంఖ్య ఆరుకు చేరుకుందని దక్షిణ కొరియా మిలటరీ వెల్లడించింది. ఉత్తర కొరియాలోని హామ్‌హంగ్ టౌన్ నుంచి ఈ ప్రయోగాలు జరిగాయని, 5 నిమిషాల వ్యవధిలో రెండు మిస్సైళ్లను వదిలారని తెలిపింది. ఈ ప్రయోగాల వల్ల జపాన్ తీరంలో నౌకలు, విమానాలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని జపాన్ ప్రధాని ఫుమియో కిషిడ తెలిపారు. అమెరికాతో ఆగిపోయిన అణ్వస్త్ర దౌత్య చర్చలు మళ్లీ జరిగేలా, తమపై విధించిన ఆంక్షలను ఎత్తేసేలా ఒత్తిడి పెంచాలనే ఉద్దేశంతో ఉత్తర కొరియా ఇలా ప్రయోగాలు చేస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బైడెన్ సర్కారు ఉత్తర కొరియాతో అణ్వస్త్రాల నిరోధానికి సంబంధించి చర్చలు ప్రారంభించినా.. ఆయుధాలను కిమ్ పూర్తిగా విడిచిపెట్టే వరకూ ఆంక్షలు తొలగించకూడదని భావిస్తోంది. 2016 నుంచి అంతర్జాతీయ ఆంక్షలు కొనసాగుతుండటంతో ఉత్తర కొరియా ప్రధాన ఎగుమతి కార్యకలాపాలు చాలా వరకు ఆగిపోయాయి.

చైనా వైపు మళ్లీ తెరుచుకున్న సరిహద్దులు : కరోనా వల్ల దాదాపు రెండేళ్ల పాటు కఠినమైన లాక్‌డౌన్ పెట్టిన ఉత్తర కొరియా.. సరిహద్దులను క్రమం గా తెరుస్తోంది. చైనా నుంచి సరుకు రవాణాను తిరిగి ప్రారంభించడంతో ఈ విషయం స్పష్టమవుతోంది. గత వారం యాలూ నదిని దాటి ఉత్తర కొరియాకు గూడ్స్ రైలు వచ్చిందని, సరుకును ఖాళీ చేసిందని వాణిజ్య శాటిలైట్ చిత్రాలు చెబుతున్నాయి. అమెరికా ఆంక్షలతో తలకిందులైన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కరోనా వల్ల మరింత దిగజారిందని తాజా పరిణామాల వల్ల తెలుస్తోంది. అయితే దక్షిణ కొరియాలోని ఓ వర్గం మీడియా మాత్రం.. కిమ్ తండ్రి 80వ పుట్టిన రోజు వేడుకలు వచ్చే నెలలో జరగనున్నాయని, ఆ తర్వాత ఏప్రిల్ నెలలో తన తాత 110 పుట్టిన రోజు ఉందని, ఈ వేడుకలకు గాను ప్రజలకు అవసరమైన ఆహారం, ఇతర నిత్యావసరాలను బహుమతిగా అందివ్వడానికి తాత్కాలికంగా సరిహద్దును తెరిచినట్టు చెబుతోంది.

దక్షిణ కొరియా లెక్కల ప్రకారం చైనాతో ఉత్తర కొరియా వాణిజ్యం 2020 దాదాపు 80 శాతం తగ్గింది. 2021లో సరిహద్దులు మూసేయడంతో మళ్లీ 2/3వంతు తగ్గిపోయింది. ఉత్తర కొరియాలో ఇంకా వ్యాక్సినేషన్ మొదలు కాలేదు. సరిహద్దులు తెరిచిన పరిస్థితుల్లో వ్యాక్సినేషన్‌పై ఆ దేశం ఎలా స్పందిస్తుందోనని అనుకుంటున్నారు. సరిహద్దు పట్టణాల్లో డిసిన్‌ఫెక్టెంట్ జోన్లను ఉత్తర కొరియా ఏర్పాటు చేసుకుందని దక్షిణ కొరియా చెబుతోంది.

# మరో వివాదంలో వైసీపీ నేత

గుంటూరు, : వైసీపీ నేతలపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కెసినో, అపైన బాలికతో వ్యభిచారం చేయించేంత నీచానికి కూడా అధికార పార్టీ నేతలు పాల్పడుతున్నారు. తాజాగా వెలుగు చూసిన మీడియా కథనం ప్రకారం.. మాజీ మంత్రి, ప్రస్తుత వైసీపీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ రైట్ హ్యాండ్ భూశంకరరావు వ్యభిచారం కేసులో అరెస్ట్ కావడం సంచలనం అవుతోంది. కాసుల కోసం కక్కుర్తి పడి వైసీపీ నేతలు ఎంతకైనా తెగించేస్తారా అంటూ పబ్లిక్ నుంచి పబ్లిక్ గానే వస్తున్న విమర్శలు.అధికార వైసీపీ నేతల దోపిడీ చర్యలపై మరో సంఘటన ఇప్పుడు మీడియాలో బాగా వైరల్ అవుతోంది. బాలికతో వ్యభిచారం చేయించారనే కేసులో గుంటూరులోని అరండల్ పేట పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఆ ఐదుగురు నిందితుల్లో వైసీపీలో ఉన్న ఓ మాజీ మంత్రి ముఖ్య అనుచరుడు కన్నా భూశంకరరావు ఉడడం ఇప్పుడు వార్తల్లోకి వచ్చింది. కరోనా బారిన పడిన తల్లీ కూతురు జీజీహెచ్ లో చేరారు. చికిత్స పొందుతూ తల్లి తనువు చాలించింది. కరోనా పూర్తిగా నయం కావాలంటే నాటు వైద్యం చేయిస్తానని జీజీహెచ్ లో పరిచయమైన ఓ మహిళ బాలిక తండ్రికి మాయమాటలు చెప్పింది. ఆమెను నమ్మిన తండ్రి తన కూతుర్ని ఆ మాయ లేడి వెంట పంపించాడు.కరోనా తగ్గిన తర్వాత ఆ బాలికను ఆ కిలాడీ వ్యభిచారంలోని దింపింది. గుంటూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ లాంటి చోట్ల వ్యభిచారం చేయించింది. ఈ క్రమంలో విజయవాడలో తప్పించుకున్న ఆ బాలిక పేరేచర్లలో ఉన్న తండ్రి వద్దకు చేరుకుని, మేడికొండూరు పీఎస్లో ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదుతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అరండల్ పేటకు కేసును బదిలీ చేశారు. అరండల్ పేట పోలీసుల విచారణలో ఈ వ్యభిచార ముఠాలో 45 మంది హ్యాండ్ ఉన్నట్లు తేలింది. వారిలో వైసీపీ నేత ముఖ్య అనుచరుడు, నిజాంపట్నానికి చెందిన కన్నా భూశంకరరావు, మరికొందరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.భూశంకరరావు వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకట రమణ అనుచరుడే అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. ఎన్ని నేరాలు చేసినా జగన్ రెడ్డి కాపాడతారనే ధైర్యంతోనే వైసీపీ నేతలు అకృత్యాలకు బరితెగిస్తున్నారని నిప్పులు చెరిగారు. 'యథా లీడర్.. తథా కేడర్' అంటూ సీఎం జగన్, మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ మోపిదేవితో కలిసి భూశంకరరావు ఉన్న ఫొటోను లోకేశ్ తన ట్వీట్ కు జతచేశారుఇప్పటికే కేసినో దందా ఏపీలో హల్‌చల్ చేస్తోంది. తెలుగు ప్రజలకు అస్సలు అవగాహన, అలవాటు లేని కెసినో సంస్కృతిని దిగుమతి చేసి, పండగ పేరుతో కోట్లాది రూపాయలు జనం నుంచి గుంజుకున్నదీ ఆ సర్కార్ లోని మంత్రివర్యుడే అని మీడియా, ప్రతిపక్షం టీడీపీ కోడై కూస్తోంది. అఫ్ కోర్స్..! కెసినో తన రెండున్నర ఎకరాల కే కన్వెన్షన్ లో నిర్వహించినట్లు నిరూపిస్తే.. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటాననంటూ ఆ ప్రబుద్ధుడు మేకపోతు సవాల్ కూడా చేశారనుకోండి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో కెసినో కంపు మీద కయ్యం బాగా ముదిరిపోతోంది. ఇలాంటి సమయంలో వ్యభిచార-మ్ లాంటి నీచ ప్రవృత్తికీ తెగిస్తుండటం మరింత దారుణం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ నేతలు ఇంకెంత కింది స్థాయికి దిగజారుస్తారో అనే ఆందోళన పలువరి నుంచి వ్యక్తం అవుతోంది. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలపై ముఖ్య నేత స్పందన ఎలా ఉంటుందనే ప్రశ్న తెర మీదకు వస్తోంది.

అక్రమంగా కెసినో నిర్వహించిన మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని, అసలు కేబినెట్ నుంచే బర్తరఫ్ చేయాలని టీడీపీ నేతలు గవర్నర్ ను డిమాండ్ చేస్తున్నారు. బాలికతో వ్యభిచారం చేయించిన కేసులో అరెస్టయిన భూశంకరరావును టీడీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు కాపాడతారో లేక చర్యలు తీసుకుంటారో

# గ్రామాల్లో ఆర్థిక కష్టాలు

మెదక్, : గ్రామాల్లో ఆర్థిక కష్టాలు నెలకొన్నాయి. కనీసం బ్లీచింగ్ కొనుగోళ్లకు కూడా రూపాయి లేదు. మూడు నెలల నుంచి పంచాయతీ ఖజానాకు తాళం వేసిన ప్రభుత్వం ఇప్పటికీ అవే ఆంక్షలు కొనసాగిస్తోంది. ఫలితంగా పారిశుద్ధ్యానికి కూడా కష్టాలు నెలకొన్నాయి. మరోవైపు పంచాయతీ సిబ్బంది వేతనాలు ఇంకా ఆలస్యమవుతూనే ఉన్నాయికరోనా వ్యాప్తి నేపథ్యంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి వీధుల్లో రోజువారీగా క్లీనింగ్ చేసి, బ్లీచింగ్ , రసాయనాలను పిచికారీ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కొవిడ్ వ్యాప్తి ఉన్న నివాస గృహాల చుట్టూ రోజుకు మూడుసార్లు బ్లీచింగ్ చేయాలంటూ సూచించారు.

కానీ గ్రామాల్లో బ్లీచింగ్ కొనుగోలు చేసేందుకు చిల్లిగవ్వ లేదు. అటు డీపీఓల నుంచి కూడా బ్లీచింగ్ సరఫరా చేయడం లేదు. దీంతో బ్లీచింగ్ ను కొన్నిచోట్ల సర్పంచ్ లు సొంతంగా కొనుగోలు చేసి చల్లుతున్నారు. గత మూడు నెలల నుంచి సొంతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నామని, కానీ రూపాయి బిల్లు కూడా ఇవ్వడం లేదని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలోని 12,751 గ్రామ పంచాయతీలకు సంబంధించి అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ. 1100 కోట్లు పెండింగ్ లో ఉండగా ఈ చెక్కులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. పల్లె ప్రగతి నిధులు కూడా ఆపేశారు. పల్లె ప్రగతి నిధులు విడుదల చేసినట్లు జీవో ఇచ్చినా.. వాటిని డ్రా చేసుకునేందుకు మాత్రం అవకాశం లేదు. పంచాయతీ ట్రెజరీల్లో పల్లె ప్రగతి నిధి బ్యాలెన్స్ చూపిస్తున్నారు. కానీ చెక్ లు మాత్రం క్యాష్ కావడం లేదు. మిషన్ భగీరథతో పాటుగా ప్రకృతివ నాలు, వైకుంఠధామాలు, హరితహారం వంటి పనుల బిల్లులు కూడా ఆపేశారు. ప్రస్తుతం ట్రాక్టర్ల ఈఎంఐ చెల్లింపులు ఈ నెలలో చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం వేతనాలు మినహా ఒక్క రూపాయి విడుదల చేయరాదంటూ స్పష్టంగా సూచిస్తోంది. ఇప్పుడు పంచాయ తీల్లో తీసుకున్న ట్రాక్టర్లకు ఈఎంఐ చెల్లింపులు కష్టంగా మారుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఈ చెక్కులు రిటర్న్ కావడంతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఖాతాలపై ప్రభావం పడుతోంది. ఈసారి కూడా చెక్కులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మాత్రం బిల్లులు విడుదల చేసే ఛాన్స్ లేదని అధికారులు చెప్పుతున్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధుల జీతాలు కూడా ఆలస్యమవుతున్నాయి. ప్రతినెలా సర్పంచ్ లకు వేతనాలు ఇస్తామని ప్రభుత్వం గతేడాది జీవో జారీ చేసింది. కానీ నెలనెలా వేతనాలు రావడం ఇబ్బందిగానే మారింది. ఈ నెలలో ఇంకా పంచాయతీ కార్మికులకు జీతాలు కూడా జమ కాలేదు.

# దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయండి : కలెక్టర్



కరీంనగర్: హుజూరాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు దళిత బంధు యూనిట్లను వేగవంతంగా గ్రౌండింగ్ చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశించారు. పాడి పరిశ్రమ యూనిట్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. దళిత బంధు యూనిట్ల గ్రౌండింగ్ కమిటీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవ ర్గంలో లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న పాడిపరిశ్రమ యూనిట్లకు గ్రామాల వారిగా పాడి గేదెల కొనుగోలుకు కరీంనగర్ డైరీ, విజయ డైరీ ప్రతినిధులు లబ్ధిదారులను ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు తీసుకువెళ్లి పాడి గేదెలను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న ఇతర లాభసాటి యూనిట్లను సెంట్రింగ్, ఫర్టిలైజర్, మెడికల్ షాప్, మినీ సూపర్ మార్కెట్ లకు సంబంధించి ఎస్ బిఐఆర్ సేతి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సమగ్ర శిక్షణ ఇప్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు.

మంజూరైన యూనిట్లను లబ్ధిదారులు సొంతంగా నిర్వహించుకోవాలని ఇతరులకు అమ్మితే, యూనిట్లు రద్దు చేస్తామని తెలిపారు. ఇదివరకే లబ్ధిదారులకు గ్రౌండింగ్ చేసిన జెసిబి, హార్వెస్టర్ లు, డీసీఎం వాహనాలకు వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలని మోటార్ వెహికల్ అధికారిని ఆదేశించారు. దళిత బందు యూనిట్లు గ్రౌండింగ్ చేసే సమయంలో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని, యూనిట్లు మంజూరు చేస్తామని ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు డిమాండ్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

# మృత్యువుతో ఆరు నెలల పోరాటం.. చావును గెలిచిన ఫ్రంట్లైన్ వర్కర్



కరోనా మహమ్మారి భయభ్రాంతులకు గురిచేస్తున్న వేళ ఓ ఫ్రంట్ లైన్ వర్కర్ ఎలా వైరస్కు గురయ్యాడు. తను ఎలాంటి కఠినమైన సిచ్యుయేషన్ని ఎదొర్కొన్నాడు. తనకు అందిన సాయం.. మృత్యువుతో పోరాడి ఎలా సర్వైవ్ అయ్యాడో.. ఓ సక్సెస్ఫుల్ స్టోరీ చదివి తెలుసుకుందాం.. అతని పేరు అరుణ్ కుమార్ . దుబాయ్ లో ఓ పేద్ద హాస్పిటల్ లో జాబ్ . అతని సొంత రాష్ట్రం మాత్రం కేరళ. హ్యాపీగా గడిచిపోతున్న అతని జీవితంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించింది. ఫ్రంట్ లైన్ వర్కర్‌గా ఉన్న అరుణ్‌కుమార్ అబుదాబిలోని ఒఒఊ హాస్పిటల్ లో ఆపరేటింగ్ థియేటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అప్పటికి అతను13 ఏళ్లుగా ఆ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నాడు . తన డ్యూటీలో భాగంగానే అరుణ్ కుమార్ కూడా కరోనా అటాక్ అయ్యింది. సెకండ్ వేవ్ టైమ్ .. గత ఏడాది జులైలో అబుదాబిలో కరోనా కరాళ నృత్యం చేస్తోంది. విపరీతమైన కేసులు వస్తున్నాయి. తన డ్యూటీలో తీరికలేకుండా వర్క్ చేస్తున్నాడు. పనిలో తలమునకలై ఉన్న అరుణ్ కుమార్ కి కాస్త నలతగా అనిపించింది. మరో రెండ్రోజులకు జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వచ్చాయి. ఇక తనకు కూడా కరోనా వచ్చిందని భావించి మెడికల్ టెస్ట్ చేయించుకున్నాడు. ఆ టెస్టుల్లో పాజిటివ్ గా తేలింది. అయితే అతను మనో ధైర్యాన్ని కోల్పోలేదు. ఎంతో మందిని ఇదే హాస్పిటల్ నుంచి కోలుకోని సంతోషంగా ఇంటికి వెళ్లడం చూశాడు. అయినా తన ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఎక్కడో కాస్త జంకు అనిపించింది. పాజిటివ్ అని తేలిన వెంటనే అరుణ్ తనకు తాను హోం క్వారంటైన్ లో ఉన్నాడు. అయితే తను అనుకున్నంత ఈజీగా హెల్త్ రికవరీ అవుతుందనుకోలేదు. హెల్త్ కండిషన్ రోజు రోజుకూ దెబ్బతింటోంది. వైరస్ ఊపిరితిత్తులను అటాక్ చేసింది. తీవ్రమైన ఇన్ ఫెక్షన్ సోకినట్లు చెకప్ లో తేలింది. శ్వాస తీసుకోవడంలో కాస్త కూడా రిలీఫ్ కనిపించడం లేదు. చాలా ఇబ్బందిగా శ్వాస అందుతోంది. తన పరిస్థితి ఏంటో తనకు అర్థం అవుతోంది. ఇక తనకు చివరి ఘడియలు వచ్చినట్టు భావించాడు. అయినా చివరిదాకా పోరాడాలని నిర్ణయించుకున్నాడు. వెంటనే తను పనిచేస్తున్న హాస్పిటల్ లోనే అడ్మిట్ అయ్యాడు. అతని పరిస్థితి గమనించిన డాక్టర్లు కృత్రిమ ఊపిరితిత్తుల (ECMO యంత్రం) సహాయం అందించారు.

దాంతో కాస్త ఫ్రీగానే ఊపిరి పీల్చుకుంటున్నాడు. అయితే ఆ తర్వాత చాలా కాంప్లికేషన్స్ తలెత్తాయి. అతను గుండె ఆగిపోవడంతో సహా.. అనేక అడ్డంకులను ఎదురయ్యాయి. ట్రాకియోస్టోమీ, బ్రోంకోస్కోపీ కూడా చేశారు. అతని చికిత్సకు ఎఖూ హెల్త్ కేర్ అనే సంస్థ సపోర్ట్ గా నిలిచింది. వైద్యానికి కావాల్సిన ఫండ్ ని సమకూర్చింది. వారు అతనికి దాదాపు రూ.50 లక్షల దాకా ఆర్థిక సహాయం అందించారు. అరుణ్ కృత్రిమ ఊపిరితిత్తుల సహాయంతో 118 రోజుల పాటు హాస్పిటల్ లో ట్రీట్ మెంట్ తీసుకున్నాడు.

కరోనా సోకి మృత్యువు చివరి అంచులదాకా వెళ్లిన అతను అద్భుతంగా కోలుకున్నాడు. తన కుటుంబం, స్నేహితులను కలవడానికి కేరళలోని తన సొంతింటికి రావడానికి రెడీ అయ్యాడు. డిశ్చార్జి రోజు అబుదాబిలోని బుర్జీల్ హాస్పిటల్‌లో ఒక పెద్ద కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ తో పనిచేసే సహచర మిత్రులు అంతా కలిసి కొంత మొత్తం జమచేశారు. వారి నుండి టోకెన్‌గా అతనికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా అరుణ్ భార్యకు ఉద్యోగం ఇస్తామని ఆ హాస్పిటల్ తెలిపింది. అతని పిల్లల చదువు కోసం అయ్యే ఖర్చు మొత్తం తామే భరిస్తామని ఓ హెల్త్ కేర్ గ్రూప్ ముందుకొచ్చింది. ఇక అరుణ్ కష్టాలన్నీ తీరినట్టే.. అయితే.. అతని జీవితం కోసం జరిగిన ఈ తీవ్రమైన పోరాటంలో.. తనకు ఏం జరిగిందనే విషయాలు చాలా గుర్తు లేవు అంటున్నాడు అరుణ్ . మృత్యువు కోరల నుంచి తప్పించుకున్నానని మాత్రం తెలుసు, నా కుటుంబ, దోస్తులు, వందలాది మంది ప్రార్థనల కారణంగా.. ఎంతోమంది దాతల సాయం కారణంగా నేనీ రోజు జీవించి ఉన్నాను అంటూ కన్నీరు పెట్టాడు. అయితే.. మిన్నల్ మురళి స్టార్ టోవినో థామస్ బుర్జీల్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

"నా లేటెస్ట్ హిట్ 'మిన్నల్ మురళి'లో సూపర్ హీరో పాత్ర పోషించినా.. నిజ జీవితంలో మాత్రం అరుణ్ లాంటి వాళ్లే సూపర్ హీరోలు అని కొనియాడారు. అరుణ్ లాంటి వ్యక్తికి సాయం అందించడం, అతడిని అన్ని రకాల ఆదుకోవడం చూస్తుంటే సమాజంలో ఇంకా మానవత్వం బతికే ఉందని స్పష్టమవుతోంది.

ఇది మనందరికీ గర్వకారణం. అతని స్ఫూర్తిదాయకమైన పోరాటం గురించి తెలుసుకుని సంతోషించాను.

నేను రీల్‌లో సూపర్‌హీరో మాత్రమే కానీ, మహమ్మారిని తరిమేయడంలో ముందుండి పోరాడుతున్న అరుణ్ వంటి మిలియన్ల మంది ఫ్రంట్‌లైన్ యోధులే రియల్ లైఫ్ లో సూపర్‌హీరోలు. ప్రాణాంతక వైరస్ నుండి ప్రపంచాన్ని రక్షించడంలో వారి నిబద్ధత, వృత్తి ధర్మం ఎంతో గొప్పది. మానవజాతి వారికి శాశ్వతంగా రుణపడి ఉంటుంది".. అని స్టార్ హీరో టోవినో థామస్ చెప్పారు.

# రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

## - అదనపు కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజా ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలు, ధరణి దరఖాస్తులు,తదితర వాటికి సంబంధిత రెవెన్యూ అధికారులు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాల యాన్ని అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ధరణి పోర్టల్‌లోని దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కళ్యాణలక్ష్మీ,శాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. కుల,ఆదాయ, నివాస, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం చేయకుండా చూడాలని సంబంధిత తహశీల్దార్ కు సూచించారు.కార్యా లయంలోని రికార్డులు భద్రపరిచే గదిని ఆయన పరిశీలించి రికార్డులు, రిజిస్టర్‌లు తనిఖీచేశారు. శాదీముబారక్ పథకంలో భాగంగా 66 మందికి లబ్ది చేకూర్చడం జరిగిందని అదనపు కలెక్టర్ కు తహశీల్దార్ వివరించారు.

# ఔను... బాలీవుడ్ లో పక్షపాతం నిజం....



ఇతర భాషల సినిమా ఇండస్ట్రీలతో పోల్చితే బాలీవుడ్ లో పక్షపాతం ఎక్కువగా చూపిస్తారని.. ఇండస్ట్రీలో కొన్ని గ్రూప్ లు లేదా కొన్న క్యాంప్ లు ఉంటాయి. వాటిల్లో ఉంటేనే సినిమా ల్లో అవకాశాలు వస్తాయి... సొంతంగా ఉంటే మాత్రం ఇండస్ట్రీ లో కొనసాగడం అంత సులభం కాదు అన్నట్లుగా ఆ మధ్య ప్రియాంక చోప్రా చెప్పుకొచ్చింది. ఇప్పుడు అదే నిజం అన్నట్లుగా తాప్సి బాలీవుడ్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ లో క్యాంప్ లు కామన్ అంది. ఇంకా తాప్సి మాట్లాడుతూ.. బాలీవుడ్ లో క్యాంప్ లు... ఫేవరేటిజం ఉంటాయి అనేది వాస్తవం. ఆ విషయం అందరికి తెల్సిందే. నటీ నటుల యొక్క స్నేహితులు లేదా వారి యొక్క ఏజెన్సీ లు తమ సినిమాల్లో ఎవరిని తీసుకోవాలని భావిస్తే వారికి మాత్రమే ఛాన్స్ లు ఉంటాయి. స్టార్స్ ల్లో ఎక్కువ శాతం మంది తమ వారికి ఆఫర్లు ఇప్పించుకోవడం అనేది కామన్ గా జరిగే విషయమే. అది వారి వ్యక్తిగత విషయం.. అలాంటి విషయాలను తప్పుపట్టడానికి ఏమీ లేదు. ఇక్కడ పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికి కొనసాగాలి అనుకోవడం అనేది వ్యక్తిగత విషయం. కనుక ఎవరిని తప్పుపట్టలేం. తాప్సి మరియు ప్రియాంక చోప్రా వ్యాఖ్యల మాటల అనుసారం హిందీ సినిమా ఇండస్ట్రీ లో రాణించాలి అంటే ఏదో ఒక గ్రూప్ లో లేదా క్యాంప్ లో ఉండాల్సిందే. ఒక వేళ సొంతంగా ఇండస్ట్రీ లో రాణించాలి అంటే మాత్రం రిస్క్ తప్పదు. బాలీవుడ్ లో స్నేహాలు ఉంటేనే అవకాశాలు వస్తాయి...

# 'గంజా శంకర్'గా మెగా హీరో



మెగా కాంపౌండ్ నుంచి హీరోగా పరిచయమైనా.. తనదైన యాక్టింగ్ డ్యాన్సింగ్ స్కిల్స్తో టాలీవుడ్లో స్పెషల్ ఇమేజ్ను సొంతం చేసుకున్నాడు సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్. ఆ మధ్య వరుసగా సినిమాలు చేసిన అతడు.. యాక్సిడెంట్ అవడం వల్ల కాస్త విరామం తీసుకున్నాడు. ఈ క్రమం లోనే కొద్ది రోజుల క్రితమే ఈ మెగా హీరో 'విరూపాక్ష' అనే చిత్రంతో వచ్చేశాడు. 'విరూపాక్ష' చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో సాయి ధరమ్ తేజ్లో ఉత్సాహం రెట్టింపు అయిపోయింది. ఈ జోష్ లోనే అతడు ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్తో కలిసి 'బ్రో' అనే సినిమా లో నటిస్తున్నాడు. ఇది పట్టాల పై ఉండగానే ఈ సుప్రీమ్ హీరో పలు ప్రాజెక్టు లను సైతం లైన్ లో పెట్టుకున్నాడు. వాటిని ఒక్కొక్కటిగా స్టార్ట్ చేయాలని డిసైడ్ అయ్యాడు. మెగా మల్టీస్టారర్గా రాబోతున్న 'బ్రో' మూవీ పూర్తైన వెంటనే సాయి ధరమ్ తేజ్.. కొత్త దర్శకుడు జయంత్ తో కలిసి ఓ సినిమా చేయబోతున్నాడు. దీనితో పాటే టాలీవుడ్ లో టాలెంటెడ్ డైరెక్టర్గా పేరొందిన సంపత్ నంది తో కలిసి ఓ మాస్ మసాలా మూవీ ని చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ ఫిలిం నగర్లో వైరల్ అవుతోంది. సంపత్ నంది దర్శకత్వంలో సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరో గా నటిస్తున్న సినిమా కు అదిరిపోయే మాస్ టైటిల్ను ఫిక్స్ చేసినట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ చిత్రానికి 'గంజా శంకర్' అనే పేరు ను ఫైనల్ చేశారని అంటున్నారు. ఇప్పటికే దీన్ని ఫిలిం చాంబర్ లో సైతం నిర్మాతలు రిజిస్టర్ చేయించినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ చిత్రం పై అప్పుడే అంచనాలు ఏర్పడుతున్నాయి. సాయి ధరమ్ తేజ్ - సంపత్ నంది కాంబినేషన్ లో రాబోతున్న సినిమాను సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ నిర్మించబోతున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగం గా సాగుతోంది. ఇది కంప్లీట్ అయిన వెంటనే ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాల తో ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# రత్నమాల గా అంజలి..



ఒకప్పుటిలా కొంత కాలంగా తెలుగు లో లోకల్ అమ్మాయిల కు పెద్దగా అవకాశాలు దొరకడం లేదు. దీంతో అందం టాలెంట్ ఉన్నా ఎంతో మంది యువతులు వేరే భాషల్లోకి వెళ్లిపోయి అక్కడ సినిమాలు చేస్తున్నారు. అలాంటి వారి లో నేచురల్ యాక్టింగ్ తో అలరించే అంజలి ఒకరు. ఈమె ఈ రంగం లోకి వచ్చి 15 ఏళ్లు అవుతున్నా తెలుగు లో చేసింది మాత్రం చాలా తక్కువ మూవీలే. ఎంతో టాలెంట్ ఉన్నప్పటికీ తెలుగు ఫిల్మ్ మేకర్లు అంజలికి సరైన అవకాశాల ను అందించడం లేదు. దీంతో ఆమె అతి తక్కువ అవకాశాల ను మాత్రమే అందుకుంటోంది. ఇలా చివరిగా ఈ నేచురల్ బ్యూటీ 'మాచర్ల నియోజకవర్గం' మూవీ లో ఓ స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే రామ్ చరణ్ – శంకర్ కాంబో లో వస్తున్న 'గేమ్ చేంజర్' మూవీలోనూ ఓ ముఖ్యమైన పాత్ర ను చేస్తోంది. ప్రస్తుతం తమిళ భాష లో చాలా సినిమాలు చేస్తున్న అంజలి తెలుగు లో విశ్వక్ సేన్ హీరో గా చేస్తున్న మూవీ లోనూ నటిస్తోంది. దీనికి సంబంధించిన షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయింది. కృష్ణ చైతన్య తెరకెక్కిస్తున్న ఈ సినిమా లో అంజలి 'రత్నమాల' అనే పాత్ర లో నటిస్తుందట. ఆమె రోల్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. అంజలి తన పుట్టిన రోజు ను జరుపుకుంటోంది. దీన్ని పురస్కరించుకుని ఈ సినిమా లోని ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. అదే పోస్టర్ మీద 'మా సహజ నటి అంజలి కి పుట్టినరోజు శుభాకాంక్షలు' అనే విషెస్ తెలియజేశారు. ఇక ఇందులో లుక్కు చూస్తుంటే ఆమె 'రంగస్థలం'లో రంగమ్మత్త పాత్ర మాదిరి రోల్ ను చేస్తున్నట్లుగా అర్థం అవుతోంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో గా కృష్ణ చైతన్య వైవిధ్యమైన కథ తో రూపొందిస్తోతోన్న ఈ సినిమా ను సితార ఎంటర్టైన్మెంట్స్ శ్రీకర స్టూడియోస్ ఫార్ఫ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ల పై సూర్యదేవర నాగవంశీ సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నాడు. ఇందులో నటించే ఇతర నటీనటుల వివరాలు తెలియాల్సి ఉన్నాయి.



## ఆ నంబర్ తో నాకు సంబంధం లేదన్న బ్యూటీ

ఈమధ్య కాలంలో పెరిగిన టెక్నాలజీ ని ఉపయోగించుకొని మోసాలకు పాల్పడుతున్న వారి సంఖ్య ఎక్కువ అవుతుంది. ఇప్పటి వరకు ఆన్ లైన్ ద్వారా ఎంతో మంది మోసాలకు పాల్పడటం.. మోసపోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఒకరి పేరుతో సోషల్ మీడియాలో అకౌంట్ ను క్రియేట్ చేసి వారికి తెలిసిన వారిని డబ్బులు అడగడం చేస్తున్నారు. మరో వైపు సెలబ్రిటీల పేర్లు పెట్టుకుని మోసాలకు పాల్పడుతున్న వారు కూడా చాలా మంది ఉన్నారు. తాజాగా అనుపమ పరమేశ్వరన్ పేరుతో మోసానికి పాల్పడుతున్న వ్యక్తి గురించి బయటకు వచ్చింది. నేను అనుపమ పరమేశ్వరన్ ను అంటూ ఒక అమెరికన్ నెంబర్ నుండి మెసేజ్ లు వస్తున్నాయట. ఆ నెంబర్ నుండి కాల్స్ మరియు మెసేజ్ లు వస్తున్న నేపథ్యంలో కొందరు మోసపోతున్నారు. ఆ విషయాన్ని అనుపమ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. నాపేరు చెప్పి కొందరు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆ నెంబర్ ను కూడా షేర్ చేసింది. ఈ నెంబర్ నుండి వచ్చే మెసేజ్ లు కాని కాల్స్ కాని నాకు సంబంధం లేకుండా వస్తున్నాయి. ఆ నెంబర్ నాది కాదు. ఆ నెంబర్ ను కొందరు నాది అని నమ్మి మోసపోయినట్లుగా నా దృష్టికి వచ్చిందని ఆమె చెప్పుకొచ్చింది.

# మెగాక్యాంప్ లో 'ఏజెంట్' బ్యూటీ !





'విరూపాక్ష' సక్సెస్ తో మెగా మేనల్లుడు సాయి తేజ్ లో జోష్ పెరిగిన సంగతి తెలిసిందే. కొత్త సినిమాల్ని రెట్టించిన ఉత్సాహంలో పట్టాలెక్కిస్తున్నాడు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో కలిసి 'బ్రో' సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా హిట్ అయితే సాయితేజ్ రేంజ్ రెట్టింపు అవుతుంది. ఇప్పటికే సినిమా షూటింగ్ కూడా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా 28న ప్రేక్షకుల ముందకురానుంది. అలాగే కొత్త కుర్రాడు జయంత్ తో ఓ సినిమా చేస్తున్నాడు. ఇదొక డిఫరెంట్ లవ్ స్టోరీ.జులై నుంచి సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. తాజాగా ఈ సినిమా లో హీరోయిన్ గా సక్షి వైద్యని ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర కాస్త మోడ్రన్ గా ఉండటం తో సాక్షి వైద్య పర్ఫెక్ట్ గా యాప్ట్ అవుతుందని భావించి అమె ని ఎంపిక చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ బ్యూటీ 'ఏజెంట్' సినిమా తో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. కానీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన స్పై థ్రిల్లర్ ప్రేక్షకుల్ని మెప్పించడంలో విఫలమైంది. దీంతో సక్షి అందాల ఆరబోత వృద్ధా ప్రయత్నంగానే మిగిలి పోయింది.అయినా రెండవ ఛాన్స్ విషయం లో ప్లాప్ ని ఎక్కడా పరిగణ లోకి తీసుకోకుండా సాయితేజ్ సరసన ఎంపిక చేసారు. మొత్తానికి అమ్మడు కెరీర్ ఆరంభం లోనే మెగా క్యాంప్లో పడింది. సక్సెస్ అయితే అక్కడ మంచి లైఫ్ ఉంటుంది. మెగా క్యాప్ లోనే నలుగురైదుగురు హీరోలున్నారు. సొంత నిర్మాణ సంస్థలున్నాయి. ఓ ఓటీటీ సంస్థ కూడా ఉంది. ఈ నేపథ్యం లో హిట్ అయిన భామల్ని లాక్ చేయడం ఆ బ్యానర్ల ప్రత్యేకత. హీరోయిన్ల కొరత నేపత్యంలో హిట్ అందుకున్న భామల కు అక్కడ మంచి డిమాండ్ ఉంటుంది. హీరోయిన్ గా ఫేమస్ అయితే స్టార్ హీరోల సరసన లాక్ చేయడం లేదంటే? టైర్ -2 హీరోల కు కాంబినేషన్ సెట్ చేసి సినిమాలు చేస్తుంటారు. ఆ రెండు కుదరకపోతే ఓటీటీ లో వెబ్ సిరీస్ లు చేస్తుంటారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com